ప్రజాశక్తి

సోమవారం 30 అక్టోబర్ 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

నిధులు స్వాహా!

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

మహిళా స్వయం సహాయక సంఘాల కోట్లాది రూపాయలు స్వాహా అయ్యాయి. కృష్ణాజిల్లా వ్యాప్తంగా జరిగిన పొదుపు సంఘాల ఖాతాల ఆడిట్‌లో ఈ విషయం తేటతెల్లమైంది. రూ.1.61 కోట్లు స్వాహా అయినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే 18 మంది బుక్ కీపర్‌లను తొలగించారు. ముగ్గురు సీసీలను సస్పెండ్ చేశారు. ఏడుగురిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. కైంకర్యం అయిన నిధులు తిరిగి రాబట్టేందుకు యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఆర్ఆర్ యాక్టు ద్వారా అక్రమార్కుల ఆస్తుల స్వాధీనానికి చర్యలు తీసుకుంటోంది.

డ్వాక్రా సంఘాల్లో సభ్యులు చెల్లించిన రుణాలు, పొదుపు నగదు బ్యాంకుల్లో జమ కాలేదనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కృష్ణాజిల్లా వ్యాప్తంగా 32 వేల స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అన్ని గ్రూపుల ఖాతాల ఆడిటింగ్ చేపట్టాలని సెర్ప్ నిర్ణయించింది. విద్యావంతులైన డ్వాక్రా సంఘాల సభ్యులను మండలానికి ఆరుగురు చొప్పున కమ్యూనిటీ ఆడిటర్లుగా నియమించి ఖాతాల ఆడిట్ చేస్తోంది. నాగాయలంక మండలంలో రూ.25.37 లక్షలు, కోడూరులో రూ. 10.72 లక్షలు, నందివాడలో రూ 4.80 లక్షలు, పెదపట్నంలో రూ.56 లక్షలతో పాటు మరికొన్ని సంఘాల నిధులు స్వాహా అయినట్లు గుర్తించారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఆడిట్ వల్ల కృష్ణాజిల్లా వ్యాప్తంగా కోటి రూపాయల వరకు అధికారులు రికవరీ చేశారు. మరో రూ.1.61 కోట్ల రికవరీ చేయాల్సి ఉంది. అక్రమాలకు పాల్పడిన 18 మంది (మిగతా 6లో)

- స్వయం సహాయక సంఘాలకు చెందిన రూ.1.61 కోట్లు కైంకర్యం
- ఏడుగురిపై క్రిమినల్ కేసులు నమోదు
- 18 మంది బుక్ కీపర్ల తొలగింపు
- ముగ్గురు సీసీల సస్పెన్షన్
- ఆర్ఆర్ యాక్ట్ కింద ఆస్తుల స్వాధీనానికి చర్యలు

విజయవాడలో పాక్షిక చంద్రగ్రహణం ఇలా...

ఫొటో : ఎ.రామచంద్రరావు

పర్యవేక్షణ మెరుగుదలకు చర్యలు

పిఎన్ బస్‌స్టేషన్ డిప్యూటీ సిటిఎం బషీర్ అహ్మద్

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ప్రాంగణం పరిధిలో సెక్యూరిటీ సిబ్బందిని పెంచి, పెట్రోలింగ్ వ్యవస్థను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు పిఎన్ బస్‌స్టేషన్ డిప్యూటీ సిటిఎం బషీర్ అహ్మద్ పేర్కొన్నారు. పెరుగుతున్న ప్రయాణికులు, సర్వీసులు, సెక్యూరిటీ అవసరాల రీత్యా ప్రస్తుతం ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి బదులు అదనంగా సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. పిఎన్ బస్‌స్టేషన్‌లో ప్రయాణికుల భద్రత కోసం తీసుకుంటున్న పలు విషయాల గురించి ఆయన 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రశ్న: పెట్రోలింగ్ వ్యవస్థ పటిష్టత కోసం తీసుకుంటున్న చర్యలేమిటి?

పెరుగుతున్న ప్రజారవాణా అవసరాలు, ప్రయాణికులు, రద్దీని దృష్టిలో ఉంచుకొని సెక్యూరిటీ పెంపుకు చర్యలుతీసుకోవడం జరుగుతుంది. బస్‌స్టేషన్ ప్రాంగణం పరిధిలోని ఇన్ గేట్, ఔట్ గేట్, మిడిల్ గేట్ ఆయా పాయింట్స్‌లో సర్వీసులను క్రమబద్ధీకరణ చేయడంతో పాటు బయట నుంచి సెక్యూరిటీ పెంపుకు అదనంగా సిబ్బందిని రిక్రూట్ చేసుకోవడం జరుగుతుంది. ట్రైనింగ్ పూర్తి చేసుకొని త్వరలో మరో ఎనిమిది మందిని భర్తీ చేసుకోవడం జరుగుతుంది. సెలవు రోజుల్లో సైతం ఆఫ్ (మిగతా 6లో)

బిజెపితో జత కడితే పతనం ఖాయం

- మోడీ ఉచ్చు నుంచి ఆ పార్టీలు బయటకు రావాలి
- 'ప్రజారక్షణ భేరి' ప్రచార పాదయాత్రలో బాబూరావు

ఆటోలకు ప్రజా రక్షణ భేరి పోస్టర్‌ను అంటిస్తున్న బాబూరావు, కాశీనాథ్ తదితరులు

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్రంలో బిజెపితో జత కట్టిన పార్టీలకు ప్రజా క్షేత్రంలో పతనం తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు హెచ్చరించారు. వచ్చే నెలలో జరిగే తెలంగాణా ఎన్నికల్లో మోడీ పతనం ప్రారంభం ఖాయమన్నారు. నవంబర్ 15న విజయవాడలో చేపట్టిన 'ప్రజా రక్షణ భేరీ' భారీ బహిరంగ సభ, ర్యాలీలను విజయవంతం చేయాలని కోరుతూ విజయవాడ కృష్ణలంక 21వ డివిజన్‌లో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం ప్రచార పాదయాత్ర నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు వీధివీధికి తిరుగుతూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజారక్షణ భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా (మిగతా 6లో)

శ్రద్ధాంజలి

జననం : 16-10-1928

మరణం : 18-10-2023

శ్రీ గుళ్ళపలి నరశింహారావు గారు

మాజీ సర్పంచ్, కురుమద్దాలి, పామర్రు మండలం, కృష్ణాజిల్లా.

మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి, మాకు ఆదర్శమూర్తిగా నిలిచిన మీరు మా నుండి భౌతికంగా దూరమవడం మాకు తీరనిలోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారుడు - కోడలు
గుళ్ళపల్లి వెంకటేశ్వరరావు - శ్రీరమణి

అల్లుడు - కుమార్తె
అన్నే కుటుంబరావు - విజయలక్ష్మి (లేటు)

మనుమళ్లు - మనుమరాళ్లు
పి.శ్రీనివాసరావు - అనురాధ
జి.రజనీష్ - సింధు
పి. యశస్వి
డి.ఫణికృష్ణ - మనీషా

పెద్దకర్మ : 30-10-2023 సోమవారం పామర్రు మండలం, కురుమద్దాలి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

CPI(M) పార్టీ వారి ఆధ్వర్యంలో సంస్మరణ సభ జరుగును.

శ్రద్ధాంజలి

తన కుటుంబమే కాదు సమాజంలో అందరూ బాగుండాలని ఆకాంక్షించిన నాయకుడు, కురుమద్దాలి గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేసి, నిరంతరం మాకు సలహాలు, సూచనలు ఇచ్చే శ్రీ గుళ్ళపల్లి నరశింహారావు గారి మరణం గ్రామాభివృద్ధికి తీరని లోటు. ఆయన భౌతికంగా లేకున్నా, వారి ఆశయాలతో గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలుపుతూ.... వారికివే మా నివాళులు... వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మనసారా కోరుతూ..

కీ॥శే॥ శ్రీ గుళ్ళపల్లి నరశింహారావు గారు
మాజీ సర్పంచ్, కురుమద్దాలి, పామర్రు మండలం

జి.ఎస్.ఎస్.అంజనాదేవి
పంచాయితీ కార్యదర్శి
మరియు వార్డు సభ్యులు మరియు సిబ్బంది

కురుమద్దాలి గ్రామపంచాయతీ
పామర్రు మండలం, కృష్ణాజిల్లా.

గోట్రు విజయభారతి
సర్పంచ్

జొన్నలగడ్డ చెక్ పోస్ట్ వద్ద మద్యం తనిఖీ చేస్తున్న ఎసిపి జనార్ధన్ నాయుడు

మద్యం దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో తెలంగాణ మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుం టామని నందిగామ ఎసిపి జనార్ధన్ నాయుడు హెచ్చ రించారు. నంది గామ మండలం జొన్నలగడ్డ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. తెలంగాణ నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి నుంచి 20 మద్యం బాటిల్స్‌ని స్వాధీనం చేసుకున్నారు. మాగల్లు గ్రామంలో యథేచ్ఛగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న వారిపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా కొందరి దగ్గర నుంచి మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకొని వారిని స్టేషన్కు తరలించారు.

రాంప్రదీప్‌ను అభినందిస్తున్న దృశ్యం

రాంప్రదీప్‌కు అభినందనలు

ప్రజాశక్తి - తిరువూరు : ప్రజల్లో చైతన్యం పెంచేందుకు వివిధ అంశాలపై రోజుకో వ్యాసం చొప్పున 365 రోజుల్లో 365 వ్యాసాలు రాసిన రచయితగా ఎం.రాం ప్రదీప్ అరుదైన ఘనతను సాధించడం అభినందనీయమని తెలుగు భాషా వికాససమితి అధ్యక్షుడు తోట ఉమామహేశ్వరరావు అన్నారు. తిరువూరులో సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ఆదివారం రాంప్రదీప్‌కు ఘన సన్మానం జరిగింది. ఉమామహేశ్వ రరావుతో పాటు పాఠశాల ప్రిన్సిపల్ ఉప్పలపాటి చక్ర పాణి తదితరులు సాంప్రదీప్ సేవలను కొనియాడారు.

మహిళపై హత్యాయత్నం

ప్రజాశక్తి - గంపలగూడెం: వివాహేతర సంబంధం నేపథ్యంలో మహిళపై వ్యక్తి హత్యాయత్నం చేసిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. మండల కేంద్రమైన గంపలగూడెం గ్రామానికి చెందిన పటాన్ సఫియా బేగం ఆమె ఇద్దరు పిల్లలతో తోటమూలలో ఒక అద్దె ఇంట్లో నివాసం ఉంటుంది. ఆమె భర్త చిన్న బాజీ పని నిమిత్తం విజయవాడలో ఉంటున్నాడు. స్థానికుల కథనం ప్రకారం... మండలంలోని పెనుగొలను గ్రామానికి చెందిన మోటపోతుల రామాంజనేయులుతో సఫియాకు వివాహేతర సంబంధం కొనసాగుతున్నట్లు సమాచారం. రామాంజనేయులుకు, సఫియాపై అను మానం ఉండటంతో ఆమెను హత్య చేసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమం లోనే ఆదివారం రాత్రి ఆమె గొంతును గాజు పెంకుతో కోస్తుండగా సఫియా కేకలు వేయడంతో స్థానికులు ఆమెను దగ్గరలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. సఫియాకు అంగుళంలోతు గొంతు కోయడం వల్ల ప్రథమచికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. ఈ విషయంపై పోలీసులు విచారిస్తున్నారు.

గాయపడిన మహిళ

ఒపిఎస్‌ను పునరుద్ధరించాలి : యుటిఎఫ్

నూతనంగా ఎన్నికైన సభ్యులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్షులు జి.ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన మండల వార్షిక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల శాఖకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల శాఖ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జి.పల్లవి, జి.ముక్తేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షులు ఎం.కష్ణయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, పిఎఫ్, పార్ట్ పేమెంట్లకు, ఎపిజిఎల్ఐ ఫైనల్ క్లైమ్‌ల కొరకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌరవాధ్యక్షులుగా జి.ప్రవీణ్ కుమార్, సహాధ్యక్షులుగా వి.వి.సుబ్బారావు, సహాధ్యక్షురాలుగా బి.భాగ్యలక్ష్మి, కోశాధికారిగా టి.ప్రసాద్ బాబు, కార్యదర్శులుగా రాజశేఖర్, మునీర్ బాషా, దేవదానం, సాయి శ్రీనివాసరావు, ఆంధ్రయ్య, పరమేశ్వరరావు, రత్న ప్రసాద్, కె.వి.బి.చారి, దుర్గాప్రసాద్, సుజాత, విజయలక్ష్మి, జిల్లా కౌన్సిలర్లుగా నరసింహారావు, సత్యనారాయణ, హనుమంతరావు, సుధానంద్, వి.సిహెచ్. వెంకటేశ్వర్లు, మూర్తి ,గంగాధరరావు, జయసుధ, నిర్మల లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఈ సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఎం.రమణ, పి.వి.నాగేశ్వరరావు, జి.వి.టి.రాజశేఖర్, ఎన్.ఆర్.పి ఎస్.రెడ్డి, జి.చంద్రశేఖర్, టి.ప్రసాద్ బాబులను జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం నవంబర్ 5వ తేదీన ఇబ్రహీంపట్నంలో జరిగే యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుచూ ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు.

నందిగామలో గ్యార్మీ షరీఫ్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని 3వ వార్డులో ఆదివారం రాత్రి గ్యార్మీ షరీఫ్ నిర్వహించారు. ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని ప్రార్థన లు నిర్వహించారు. షేక్ అబ్బాస్ కుమారులు అబ్దుల్ హలీం, కరిముల్లా, గౌస్ ల నివాసంలో గ్యార్మీ షరీఫ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబాయి కరీముల్లా పాల్గొన్నారు.

గ్యార్మీ షరీఫ్‌లో పాల్గొన్న ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్

రేపు ఉప ముఖ్యమంత్రి రాక

జగ్గయ్యపేట: ఈనెల 31 సాయంత్రం 4.00 గంటలకు పట్టణంలోని సత్యనారాయణపురంలో 2.32 కోట్లతో నూతన ముగా నిర్మించిన సాంఘిక సంక్షేమ పాఠశాల భవనం, నూతన భోజనశాల ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయ భాను సభాధ్యక్షులుగా , ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర ముఖ్య అతిథిగా ప్రారంభోత్సవం జరుగుతుందని పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, పట్టణ, గ్రామ, మండల పార్టీ అధ్య క్షులు, వారి అనుబంధం విభాగాల అధ్యక్షులు, సొసైటీ అధ్య క్షులు, సచివాలయ కన్వీనర్లు, గహసారథులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని శాసనసభ్యుల కార్యాలయం ప్రతినిధి తెలిపారు.

కల్యాణ మండపానికి విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని శ్రీ గాయత్రి కళ్యాణ మండపం నిర్మాణానికి జగ్గయ్యపేట నియోజకవర్గ ఆర్యవైశ్య ప్రముఖులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మెపల్లి నరేంద్ర రూ.51,116/- విరాళాన్ని గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కలవకొను వామన్, కన్వినర్ కొమరగిరి భరద్వాజ్‌లకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్రకు కార్యదర్శి మాడపాటి కిషోర్, కోశాధికారి మంగు చైతన్య శర్మ తదితరులు కతజ్ఞతలు తెలిపారు.

అన్నదానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మార్కెట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అమ్మ దుర్గా సదరీ మాత విగ్రహం నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం కార్యక్రమం ఆదివారం నిర్వహిం చారు. నవంబర్ ఒకటో తేదీన అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు చెరుకుమల్లి సురేష్ తెలిపారు.

నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ సబ్ డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ & మోనిటరింగ్ మెంబెర్స్‌లో, కమిటీ సభ్యురా లుగా నందిగామకు చెందిన న్యాయవాది తలమాల రాజ్యలక్ష్మి నియ మితుల య్యారు. నందిగామ ఆర్డీవో ఎ.రవీంద్రరావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాజ్యలక్ష్మి నియామకం పట్ల నియోజక వర్గం ఎస్సీ, ఎస్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

కళ్లకు గంతలు కట్టుకొని టిడిపి నిరసన

నందిగామ గాంధీ సెంటర్లో

ప్రజాశక్తి - నందిగామ : న్యాయం గెలవాలని కోరుతూ నందిగామ నియోజవర్గం జయంతి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నందిగామ గాంధీ సెంటర్లో నిరసన తెలియజేశారు. న్యాయం గెలవాలని, చంద్రబాబు విడుదల కావాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జయంతి గ్రామ టిడిపి నాయకులు గువ్వల సత్యనారాయణ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిజం గెలవాలంటూ కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన వ్యక్తం చేశారు. **గంపలగూడెం :** వైసిపి ప్రభుత్వానికి మూసుకుపోయిన కళ్ళు తెరిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో ఐదు నిమిషాలు పాటు కళ్ళకు గంతలు కట్టుకొని పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ గాంధీ సెంటర్లో జరిగిన కార్యక్రమం సందర్భంగా, మండల పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి మాట్లాడారు. **నందిగామ :** రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నందిగామ నియోజకవర్గ అధ్యక్షురాలు కల్పన నందిరాజు ఆధ్వర్యంలో 'కళ్ళు తెరిపిద్దాం' అనే కార్యక్రమాన్ని నారా లోకేష్ పిలుపుతో నందిగామ ఇన్చార్జ్ తంగిరాల సౌమ్య పిలుపు మేరకు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య సూచనతో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం రాత్రి కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. **జగ్గయ్యపేట:** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం రాత్రి న్యాయం గెలవాలి అనే కార్యక్రమం టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంలో న్యాయం గెలవాలి అని గట్టి నినాదాలు చేస్తూ తెలుగు తమ్ముళ్లు నిరసన తెలిపారు. **భవానీపురం :** జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు 42వ డివిజన్ శివాలయం సెంటర్లో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య అధ్వర్యంలో కళ్ళ కు గంతలు కట్టుకుని ఈ ప్రజా సౌమ్య వ్యవస్థలో న్యాయం కావాలి అంటూ నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సీతా చంద్రశేఖర్, పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు నెలకుర్తి వెంకట రావు, కుమారి, బొర్రా భాను, తదితరులు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధ వెంకన్న ఫ్లైట్‌లో కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. ఆదివారం విజయనగరంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల సమన్వయ కమిటీ సమావేశానికి హాజరై వైజాగ్ నుండి హైదరాబాద్ ఫ్లైట్‌లో వెళ్తూ ఈ నిరసన తెలిపారు.

ఫ్లైట్‌లో బుద్దా వెంకన్న నిరసన

ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీలో 45వ రోజు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న వారితో పాటుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య నిరసన దీక్ష చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివద్ధి ప్రదాత, విజన్ 2020 సష్టికర్తనీ, రాజకీయ కక్షతో అరెస్ట్ చేసిన జగన్‌రెడ్డి ఆయన దుష్ట పార్టీకి భవిష్యత్తులో పాతాళంలోకి ప్రజలే పంపిస్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్ కరిమికొండ శ్రీ లక్ష్మీ, మండల ప్రధాన కార్యదర్శి సాకిరి వెంకట నరసయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఎండుతున్న పంటలు : రైతుసంఘం

ప్రజాశక్తి-గన్నవరం

ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే మెట్ట ప్రాంతాల తోపాటు డెల్టా ప్రాంతంలోనూ వారికి నీరు అందక ఎండిపోతున్నాయని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం గన్నవరంలో జరిగిన రైతు సంఘం మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గన్నవరం మండలంలో ఏడాది 16 వేల ఎకరాల్లో వరి సాగు అయిందన్నారు. రైతులు పెట్టుబడులు భరించలేక ఈసారి ఎక్కువ భాగంలో వెదజల్లే విధానం పాటించారని చెప్పారు. వరి పాలు పోసుకునే సమయంలో నీటి ఎద్దడి రావడంతో కళ్ళ ముందే పంటలు ఎండిపోవడం చూసి రైతులు కన్నీరు కారుస్తున్నారని పేర్కొన్నారు. ఏలూరు కాలువకు పూర్తిస్థాయిలో నీరు విడుదల చేసే పరిస్థితి లేదన్నారు. దీంతో శివారు పొలాలకు నీరు లేక బెట్ట కొట్టి పంట చేతికి వస్తుందని అనుమానం కలుగుతుందన్నారు. ఇక మెట్ట గ్రామాల్లో పరిస్థితి దయనీయంగా ఉందని చెప్పారు. ఎకరానికి 15 వేల నుంచి 16 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారని, పంట చేతికి వస్తేనే రైతులు బతికే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. పోలవరం కాల్వ ప్రక్కనే ఉన్న జలాలు వాడుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. వీరపనేనిగూడెం, బిబిగూడెం, గొల్లనపల్లి, గోపవరపు గూడెం ,చిక్కవరం గ్రామాలలో నీటిఎద్దడిలో పంటపొలాలు ఎండిపో తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో వానలు తక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం ఏటువంటి చర్యలు తీసుకోలేదని విమ ర్శించారు. గత ప్రభుత్వంలో మెట్ట గ్రామాలకు లిఫ్టు ద్వారా పోలవరం కాలువ నీరు ఎత్తిపోసి చెరువులు నింపారని అన్నారు. మూడు సంవత్సరాలుగా మోటార్లు లేకపోవటం వల్ల రైతు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. దిగువ ఉన్న పోలవరం కాలువ నీరు అందించక పోవటం ప్రభుత్వం నిర్లక్ష్యం అని విమరించారు. ఎన్ఎస్పి కాలువ ద్వారా అందించే అవ కాశం ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల రైతులకు నోటి కాడకు వచ్చిన పంటకు చేతులారా పంట ఎండిపోవడం రైతులు కన్నీరు మున్నీరు చెందుతున్నారని తెలిపారు. బ్రహ్మలింగయ్య చెరువు సప్లై చానల్ పూడిపోయి వటం వల్ల ఉమ్మడి కష్ణ జిల్లా వర ప్రదాయని చింతపూడి ఎత్తి పోతల పథకం నిర్లక్ష్యం చేయటం వల్ల రైతులకే నీరు అందించలేకపోతునట్లు వివరించారు. ప్రభుత్వం నష్ట పోయిన వరి ఎకరానికి కి 20 వేలు, ప్రతికి 30, వేలు, మినుముకు20వేలు, మిర్చికి 50 వేలు చెల్లిం చాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల అధ్య క్షులు శ్రీమ న్నారాయణ మాట్లాడుతూ కౌలు రైతులు కళ్ళముందే పంట ఎండిపోతుంటే పంటను కాపాడే పరిస్థితి లేక ఆందోళన చెందుతున్నారు. రైతులు రోడ్డు ఎక్కకముందే ప్రభుత్వం స్పందించి సాగునీరు అందిం చాలని కోరారు. రైతు నాయకులు అవుటపల్లి సాంబయ్య, బొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

భూషణ్ కుమార్ ను సన్మానిస్తున్న దళిత ఉద్యోగులు

దాతకు సన్మానం

ప్రజాశక్తి- గన్నవరం : గన్నవరం దళితవాడ లోని దళితుల కమ్యూనిటీ హాల్ కి సహదయం తో రోటరీ క్లబ్ గన్నవరం అధ్యక్షులు విజయ జాస్తి భూషణ్ కుమార్ ఐదు సీలింగ్ ఫ్యాన్స్ సహాయంగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జాస్తి విజయ భూషణ్ కుమార్కి దళిత ఉద్యోగుల శాలువతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ దళితవాడ విద్యార్థులకు దళితవాడ కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం లో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల అధ్యాపకులు రవిబాబు, నవోదయ కోచింగ్ సెంటర్ చైర్మన్ యెస్ డి లాల్. గన్నవరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తిరివీధి వెంకయ్య, కొడాలి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో నిరసన

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక ప్రధాన సెంటర్లో నిజం గెలవాలి కార్యక్రమం నిర్వహిచారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టుకుని నిజం గెలవాలి.. చంద్రబాబుకు వేసిన సంకెళ్ళ బద్దలు కావాలి, సైకో పోవాలి.. సైకిల్ రావాలి, హ్యాపీ దీపావళి.. జగన్ దిగిపోవాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, పార్టీనేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, నిడమానూరి దిలీప్ కుమార్, రావి చిట్టి పాల్గొన్నారు. ప్రజాశక్తి-పెదపారుపూడి : వైసిపి అరాచక పాలను అంతమొందించడానికి ప్రతి టిడిపి కార్యకర్త నాయకుడు సైనికుడులా పని చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ శివారు పెద దళితవాడలో ఆదివారం బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వర్ల కుమార్ రాజా ప్రభుత్వ వైఫల్యా లను ఇంటింటికి వెళ్లి వివరించారు. టిడిపి నాయకులపై వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, కార్యదర్శి మని ముక్కు రాంబాబు, కూచిపూడి సుబ్బయ్య పాల్గొన్నారు. ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు కుండిస్తూ ఆయనకు మద్దతు తెలుపుతూ బాపులపాడు మండల గ్రామాల్లో నిజం గెలవాలి. కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబుకు మద్దతుగా కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. మండల అధ్యక్షుడు దయ్యాల నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ వేగిరెడ్డి పాపారావు, టౌన్ అధ్యక్షులు అట్లూరి శ్రీను, ప్రధాన కార్యదర్శి గార్లపాటి రాజేశ్వరరావు, మజ్జిగ నాగరాజు, గుండేటి నిరీష్ కుమార్, రాచప్రోలు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వీరవల్లిలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో లంక సురేంద్ర మోహనశౌర్జీ, గుండవనేని ఉమావరప్రసాద్, మండాది రవీంద్ర, ఎంపీటీసీ సూర్యనారాయణ, ఉపసర్పంచ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు. జరుగాలనులో గ్రామ కమిటీ అధ్యక్షుడు బేతా శేషుకుమార్. మూల్పూరి వెంకటరత్నం, మహిళలు రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. కె.సీతారాంపురంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చెన్నుబోయిన శవయ్య, టీడీపీ శ్రేణులతో పాటు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. బొమ్ములూరులో వినూత్నంగా గుడిపూడి నిరీష్ గుళ్లపూడి ప్రసాద్, కొల్లి చందు, గొల్లపల్లి వీరరాఘవయ్య తదితరులు నిరసన తెలిపారు.

ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడికి నిరసనగా ఆందోళనలు

గన్నవరంలో...

గుడివాడలో...

చల్లపల్లిలో మాట్లాడుతున్న సురేష్‌బాబు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కావలిలో ఆర్టీసీ డ్రైవర్పై దాడిని నిరసిస్తూ ఉయ్యూరులో ఆదివారం ఆర్టీసీ కార్మిక ఉద్యో గులు, డ్రైవర్లు యూనియన్లకతీతంగా భోజన విరామ సమయంలో నల్ల బ్యా డ్జీలు ధరించి నిరసన తెలిపారు. హారన్ మోగించినందుకు డ్రైవర్ను బస్సులో నుండి కిందికి లాగి కాలితో పొట్ట, గొంతు పైనా విచక్ష ణారహితంగా తన్ని అడ్డువచ్చిన వారిపై కూడా దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని పలువురు నాయకులు ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గేటు మీటింగ్ నిర్వహించి డ్రైవర్ రామ్ సింగ్ పై దాడిని ముక్తకంఠంతో ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై నాన్ బైలబుల్ సెక్షన్లు పెట్టి ఎంతటివారైనా కఠినంగా శిక్షించి ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంప్లాయిస్ యూ నియన్ సెక్రటరీ టీవీఎస్ నారాయణ, ఎన్ఎంయూ సెక్రటరీ పిఎం కష్ణ, వైఎస్సార్ సీపీ జోనల్ ప్రెసిడెంట్ జి. యాకోబు, గ్యారేజీ సెక్రటరీలు, ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-చల్లపల్లి : నెల్లూరు జిల్లా కావలి సమీపంలో ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పోలీసులను కోరారు. ఆదివారం చల్లపల్లిలో సురేష్ బాబు మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్ పై దాడి అమానుషమైన చర్య అని అన్నారు. ఈ ఘటన రాష్ట్రంలో ఉద్యోగుల భద్రతను మరియు పోలీసులు, చట్టాలు పట్ల వ్యక్తులకు భయంలేని తనాన్ని ప్రశ్నించేలా ఉందన్నారు. ఇలాంటి సంఘటనలను పోలీసులు తీవ్రంగా పరిగణించి దాడి చేసిన వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టాలు, పోలీసులు పట్ల భయం లేకుంటే సమాజంలో ఇలాంటి సంఘటనలు మరిన్ని జరిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగుల భద్రతకు ప్రత్యేక చట్టాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘటన జరుగుతున్న సందర్భంలో బస్సులో ప్రయాణికులు,ఆ ప్రదేశంలో ఉన్న వ్యక్తులు ఒక్కరు కూడా దాడిని అడ్డుకోకపోవడం, నిరోధించే ప్రయత్నం చేయకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటన లను ప్రతి ఒక్కరూ ఖండించాలని సురేష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా నేత మేడేపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గన్నవరం : కార్మికులపై దాడులను తీవ్రంగా ఖండించాలని ఈయు రాష్ట్ర నాయకులు ప్రసాద్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గన్నవరం డిపోలో జేఏసీ గా ఏర్పడి ఆటోనగర్ డిపోలో డ్రైవర్ రాంసింగ్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. అనంతరం గేట్ మీటింగ్ జరిగింది. డిపో సెక్రటరీ ఎంప్లాయిస్ యూనియన్ టివికె రావు, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎండీ ప్రసాద్ , నాగిరెడ్డి, వైఎస్సార్ అసోసియేషన్ డిపో సెక్రటరీ సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి - గుడివాడ : ఆర్టీసి డ్రైవర్పై దాడి చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలంటు గుడివాడ డిపోలో కార్మికుల సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్టీసి డిపో వద్ద ఎంప్లాయీస్, ఎన్ఎం, పలు కార్మిక సంఘాల నాయకులు కె.బాలాజీ, ఎన్.మదనమోహన్, కె.ఎస్, సుబ్రహ్మణ్యం, రంగయ్య, రమణ తదితరులు మాట్లా డుతూ ఆర్టీసీ డ్రైవర్పై దాడి చేసిన వైసీపీ కార్యకర్తలను చట్టప్రకారం శిక్షించాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు రక్షణ కల్పించాలన్నారు. కార్మికులపై మరోసారి ఇలాంటి దాడులు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు, ఆర్టీసీ డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మాజీ ముఖ్య మంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు అక్రమ అరెస్ట్‌ను జీర్ణించుకోలేక స్థానిక 23 వ డివిజన్, చిన ఉల్లింగిపాలెంకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త, పార్టీ వీరాభిమాని మట్టా సోమయ్య తీవ్రమనోవేదనకు లోనై ఆదివారం మృతి చెందాడు. సోమయ్య పార్థివ దేహాన్ని పార్టీ నాయకులు సందర్శించి పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. వీరి హటాత్తు మరణం వారి కుటుంబానికి, పార్టీ కి తీరని లోటని, సోమయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులుకు మనోధైర్యాన్ని ప్రసాదించాలన్నారు. నివాళు లు అర్పించిన వారిలో పార్టీ నగర అధ్యక్షులు ఇలియాస్ పాషా, కార్పొరేటర్ డి. అనిత, డివిజన్ అధ్యక్షులు నరేంద్ర, సెక్ర టరీ సలీం, వాటాల ఏడుకొండలు,అద్దేపల్లి నాగేశ్వర్ రావు, చక్రవర్తి కొల్లూరి రాజు మరియు పార్టీ నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కొనసాగించాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పుష్కరించుకొని ఈనెల 31 వ తేదీన కృష్ణాజిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుప త్రులు, మున్సిపల్ కార్యాలయాల వద్ద పతాక ఆవిష్కరణ చేయాలని ఏఐటియుసి జిల్లా కన్వీనర్ టి తాతయ్య తెలిపారు. ఏఐటియుసి కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మోదుమూడి శ్రీహరి రావు భవనంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో తాతయ్య మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పి కొట్టాలని సూచించారు. కొంతమంది కార్పొరేట్ కంపెనీల కు ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఎలక్ట్రిసిటీ, ఎయిర్ ఫోర్స్, విశాఖ ఉక్కు ,తదితర ప్రభుత్వ రంగసంస్థలను కట్ట బెట్టే చోద్యం చూస్తోందని విమర్శించారు. ఏఐటియుసి మచిలీపట్నం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు లింగం ఫిలిప్, ఏఐటియూసీ ప్రధాన కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణరావులు పాల్గొన్నారు.

రామచంద్రరావుకు సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాజకీయాలలో నిరంతర పోరాటం ,నమ్మిన వారికి నిబద్ధతతో అండగా నిలవడం, మానవీయ దక్పథం ఇటువంటి లక్షణాలు కలిగిన రాజులపాటి రామ చంద్రరావు అందరికి స్నేహపాత్రులని పెనమలూరు శాసనసభ్యులు కె.పార్థ సారథి అన్నారు. ఉయ్యూరు పట్టణంలోని కాకర్ల కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పార్థసారథి చేతుల మీదుగా బహుజన సాహిత్య అకాడమీ (బి. ఎస్. ఏ.) ఆంధ్రప్రదేశ్ విభాగం అధ్యక్షులు జంపాన శ్రీనివాస్ గౌడ్ బి.ఎస్.ఏ.పురస్కారాల ఫోటో ఆల్బమ్‌ను అందచేశారు. ఏప్రిల్‌లో ఉయ్యూరులో నిర్వహించిన బిఎస్ఏ ప్రతిభ పురస్కారాల్లో ఉత్తమ రాజకీయ సేవకులుగా బీసీ నాయకులు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజులపాటి రామచంద్రరావుకు సర్దార్‌గౌతు లచ్చన్న ప్రతిభా పురస్కారాన్ని అందించారు. ఆ వేడుకకు సంబంధించిన ఆల్బమ్‌ను రాజులపాటి రామచంద్ర రావుకు జంపాన శ్రీనివాస్ గౌడ్ బహూకరించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు ను కాగిత లక్ష్మీదుర్గ,శొంఠి పూజిత సత్కరించారు. కార్యక్రమంలో ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామ సర్పంచ్ పటమట సీతామహాలక్ష్మి, పమిడిముక్కల మండలం తాడంకి ఎంపీటీసీ కూచిపూడి శ్రీలక్ష్మి , ఉయ్యూరు 17 వ వార్డు కౌన్సిలర్ రాజులపాటి నాగేంద్ర ప్రసాద్(చిన్ని) బీసీ నాయకులు పటమట వీర కుమార్, ఉపాధ్యాయ సంఘం నాయకులు కె.రవికాంత్, జంపాన శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ శివారు అనాసాగరం గ్రామం నుండి డివిఆర్ కాలనీకి వెళ్తుండగా ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికుడు తమ్మవరపు గోపి (21) దుర్మరణం చెందాడు. నందిగామ గ్రామ, రమణ కాలనీలో నివాసం ఉండే తమ్మవరపు గోపీ భవన నిర్మాణ కార్మికుడు. అనాసాగరంలో జరిగిన భవన నిర్మాణ పనులలో పాల్గొని, మధ్యాహ్న భోజనానికి ఇంటికి వెళ్తున్న సమయంలో అనాసాగరం నుండి రమణా కాలనీకి వెళ్లే బైపాస్ రోడ్డు మధ్యలో వాహనంపై నుండి అకస్మికంగా కిందపడ్డాడు. తల వెనుక భాగాన, నుదుటిపైన తీవ్రమైన గాయాలై మృతిచెందాడు. జనసేన కార్యకర్తగా ఉన్న గోపీకి పార్టీ ఆ కుటుంబానికి అండదండగా ఉంటుందని నందిగామ 20వ వార్డు కౌన్సిలర్ వెంకటకష్ణ, నంది గామ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పూజారి రాజేష్ తెలిపారు. గోపీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఎన్నికైన నూతన కమిటీ

సమాన వేతనమివ్వాల్సిందే

ప్రజాశక్తి - తిరువూరు : హయర్ బస్ డ్రైవర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధా నకార్యదర్శి ఎన్ సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తిరువూరు డిపో హయర్ బస్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ హయర్ బస్ డ్రైవర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ డ్రైవర్ల వేతనంలో బేసిక్ ఇవ్వాలని, ఆర్టీసీ ఆసుపత్రిలో ఉచితంగా డ్రైవర్లకు, వారి కుటుంబ సభ్యులకు వైద్యం అందించాలన్నారు. పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. కావలిలో ఆర్టీసీ డ్రైవర్ పై చేసిన దాడిని ఖండించిన శ్రీనివాస్ దాడికి కారణమైన వారిని తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం హయర్ బస్ యూనియన్ (సిఐటియు) నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా వెంకటేశ్వరరావు, అధ్యక్షులుగా ఎండి కరిముల్లా, ప్రధాన కార్యదర్శిగా శ్రీమన్నారాయణ, సంయుక్త కార్యదర్శిగా శ్రీహరి, శ్రీరాము, ఉపాధ్యక్షులు జి.మధు, కోశాధికారిగా ఎస్.కె.సంజు, సహాయ కోశాధికారిగా సిహెచ్ మణికంఠ స్వామి, కమిటీ సభ్యులుగా సుధాకరరావు, శివ, శ్రీను ఎన్నికయ్యారు.

మెనూ ఛార్జీలు పెంచాలి : సిఐటియు

ప్రజాశక్తి నందిగామ : మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస ఛార్జీలు చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నందిగామ మండల మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జనరల్ బాడీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో నందిగామ మండల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఆ దూరి సుశీల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుప్రజా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూఛార్జీలు పెంచాలని, మధ్యాహ్నం భోజనం వర్కర్స్‌కి యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథక కార్మికులకు పదివేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు హనుమంత రావు, నాగేంద్రమ్మ, తులసిమ్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గోపాల్

15న ప్రజా వ్యతిరేక విధానాలపై బహిరంగ సభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 50 డివిజన్లో మహంతిపురం గలపాలం గట్టు ప్రాంతాల్లో ఇంటింటికి ఆదివారం సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో ప్రజా రక్షణ భేరి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సిపిఎం ఎన్టీఆర్జి జిల్లా కార్యదర్శి డి.వి. కష్ణ పాల్గొన్నారు. నవంబర్ 15 ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రచార పాదయాత్ర జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కష్ణ ప్రారంభించి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం సంపన్నులకు సేవ చేస్తూ సామాన్యులపై భారాలు మోపుతూ దేశ సంపదని రోటీ చేస్తూ సామాన్యుల హక్కులను కాలరాస్తూ మతోన్మాద మంటలతో విద్వేషాలని రాజేస్తూ దేశ లౌకిక రాజ్యాంగాన్ని నాశనం చేస్తుందని తెలిపారు. అధిక ధరలు నిరుద్యోగం అత్యాచారాలు దళితులు మైనార్టీలపై దాడులు వ్యవస్థలను దుర్వినియోగం చేయడం రాష్ట్రాల హక్కులను హరించి వేయడం ప్రశ్నించే వారిని జైల్లో నిర్బంధాలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం మోడీ బిజెపి నిరంకుశ పరిపాలన ఓడించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం పశ్చిమ నగర్ కమిటీ కార్యదర్శి బి సత్తిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగించిందని, ఇల్లు పట్టాల రిజిస్ట్రేషన్లు ఐదేళ్లు అవుతున్న అమలు చేయకుండా అన్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర్ నాయకులు కే సూరిబాబు, ఎస్. సుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు పి రాజు, డివిజన్ నాయకులు జి నాగరాజు, పి.మహేష్, కె.లక్ష్మణ్, వి స్వప్న, బి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 15న విజయవాడలో జరిగే సిపిఎం ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జగ్గయ్యపేట మండల పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి పిలుపునిచ్చారు. మండలంలోని షేర్ మహ్మద్ పేట గ్రామంలో శనివారం రాత్రి సిపిఎం ప్రజా రక్షణ భేరి బహిరంగ సభ కరపత్రాలను సిపిఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. నవంబర్ 15వ తేదీన జరిగే సిపిఎం ప్రజా రక్షణ భేరి బహిరంగ సభకు మండలం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోట కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన లింగారావు, కోట రవికుమార్, జుజ్జువరపు వెంకట రావు, కె శ్రీనివాసరావు, షేక్ గౌస్ మియా, షేక్ బడే మియా, షేక్ మీరా సాహెబ్, ఎస్ రామనాథం తదితరులు పాల్గొన్నారు. **జి.కొండూరు :** జి.కొండూరు మండలంలో 15న ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు మాట్లాడారు. ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె.బాలకృష్ణ, కమిటీ సభ్యులు పంది సాంబశివరావు, ఐశ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో...

జగ్గయ్యపేటలో...

జి.కొండూరులో

ఆర్‌టిసి డ్రైవర్‌కు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - భవానీపురం : బిసి వర్గానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్‌పై వైసిపి నేతలు దారుణంగా దాడి చేశారని టిడిపి నేత కొల్లు రవీంద్ర అన్నారు. ఆర్టీసీ డ్రైవర్‌ను కనీసం మంత్రులు, ఎమ్మెల్యేలు పరామర్శించలేదని, తరచూ నా బీసీలు అంటూ ఊదరగొట్టే సీఎం జగన్.. బీసీ ఉద్యోగికి అండగా ఉండరా అని ప్రశ్నించారు. డ్రైవర్ రాంసింగ్‌పై జరిగిన దాడులకు డీజీపీ సమాధానం చెప్పాలని, గాయాలపాలైన డ్రైవర్ రాంసింగ్‌ను కనీసం ఆర్టీసీ ఎమ్‌డీ, ఉన్నతాధికారులు పరామర్శించలేదని తెలిపారు. దాడులపై ఆర్టీసీ కార్మికులు, యావత్ ఉద్యోగులు ఏకమై పోరాడి తమ ఐక్యత చూపించాలని చెప్పారు. సిఐటియు విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో విద్యాధరపురం ఆర్టీసీ బస్ డిపో వద్ద ధర్నా చేశారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఈ.వి.నారాయణ, చౌదరి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, దాసు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** అక్టోబర్ 26న కావలిలో బస్సు డ్రైవర్‌పై కొంతమంది అగంతకులు చేసిన దాడిని ఇబ్రహీంపట్నం డిపోలో ఆర్టీసీ కార్మికుల జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఇబ్రహీంపట్నం డిపోలో ఆర్టీసీ కార్మికులు జేఏసీగా ఏర్పడి ఆదివారం గేట్ మీటింగ్, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు, ఈ.యు, టిఎన్టియుసి నాయకులు పాల్గొని మాట్లాడుతూ దాడిలో గాయపడిన డ్రైవర్ పూర్తిస్థాయిలో నయమై డ్యూటీకి వచ్చేవరకు ఆన్ డ్యూటీ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరాజు డిపో సెక్రటరీ పసుపులేటి ప్రెసిడెంట్ ఆంజనేయులు మోహన్ రీజినల్ అసిస్టెంట్ సెక్రటరీ బి ఎస్ రెడ్డి ఈ యు రీజినల్ ప్రెసిడెంట్ ఎస్ రమేష్ డిపో సెక్రటరీ నాగేశ్వరరావు డిపో ప్రెసిడెంట్ బసవరాజు, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి దర్శనపు స్వతంత్ర కుమార్ , ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సుంకర విష్ణుకుమార్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కూచిపూడి దిలీప్ కుమార్ పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద ఆదివారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గేట్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇయు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసరావు, ఎన్ఎంయు జాయింట్ సెక్రటరీ పి.పిచ్చారావు, ఇయు డిపో కార్యదర్శి ఎ.ఆనంద్, యు డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జె.సాంబశివరావు షేక్ జిలాని, ఎన్ఎంయు అధ్యక్షులు వి.రాంబాబు పాల్గొన్నారు.

విజయవాడ: విజయవాడ ఆటోనగర్ ఆర్‌టిసి డిపోకు చెందిన బస్సు డ్రైవర్, సహ డ్రైవర్ మీద అధికార పార్టీ నాయకులు చేసిన దాడిని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఓ ప్రకటనలో ఖండించింది. విధుల్లో ఉన్న ఉద్యోగులపై ఇంత పైశాచికంగా దాడి చేస్తుంటే కార్మికులు ఎలా పని చేయాలో ప్రభుత్వం సమాధానం చెప్పాలని జిల్లా కార్యదర్వి డివి కృష్ణ డిమాండ్ చేశారు. ఉద్యోగులతో పాటు, ప్రయాణికులను భయభ్రాంతులు చేస్తుంటే ఆర్టీసీ బస్సు ఎక్కాలంటేనే భయపడే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సిఐటియు ఆధ్వర్యంలో విద్యాధరపురం డిపోవద్ద ధర్నా


డ్రైవర్‌ను పరామర్శిస్తున్న కొల్లు రవీంద్ర

ఇబ్రహీంపట్నంలో

జగ్గయ్యపేటలో

ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించండి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అధికారుల, ప్రజాప్రతినిధుల అలసత్వం వలన కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములు కొంతమంది కబ్జాదారుల వలన మాయమైపోతున్నాయని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. 43వ డివిజన్ ఊర్మిళా నగర్‌లో సుమారు నాలుగు ఎకరాలు కార్పొరేషన్ స్థలాన్ని ఆదివారం కోటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్థలంలో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి 2010 శంకుస్థాపన చేశారని, పేద, మధ్యతరగతి ప్రజానీకం నివసించే ఈ ప్రాంతంలో హాస్పటల్ అవసరం ఉందని అన్నారు. గతంలో కమిషనర్ నటరాజన్ గుల్జార్ ఉన్నప్పుడు ఈ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరిగిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. కాలక్రమంలో పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధుల వలన కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తరచూ రావటం ఈ స్థలం తమదని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్న సందర్భంలో స్థానికుల అడ్డుకోవడం జరుగుతుందని తెలిపారు. గత రెండు రోజుల క్రితం మరల కొంతమంది వచ్చి ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు చూస్తుండగా స్థానికులు అడ్డగించారన్నారు. వెంటనే నగరపాలక సంస్థ కమిషనర్ స్పందించి ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని, అలాగే ఈ స్థలంలో అర్బన్ హెల్త్ సెంటర్‌తో పాటు ప్రజా ఉపయోగమైన నిర్మాణాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

స్థలం పరిశీలిస్తున్న కోటేశ్వరరావు, తదితరులు

దుర్గమ్మ దర్శనానికి అనుమతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి గ్రహణం అనంతరం ఆదివారం యాత్రికులకు అమ్మవారి దర్శనానికి అనుమతిచ్చారు. శనివారం, శ్రీ శోభకత్ నామ సంవత్సర ఆశ్వీయుజ పౌర్ణమి రోజున రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా దర్శనం నిలిపివేశారు. తిరిగి గ్రహణానంతరం ఆదివారం ఉదయం 9 గంటల నుండి యధావిధిగా దర్శనానికి అనుమతించారు.

దర్శనానికి వచ్చిన యాత్రికులు

ఎస్‌టి మహిళలకు రక్షణ కల్పించాలి : ఐద్వా

మాట్లాడుతున్న డి. రమాదేవి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) కె.కొత్తపాలెం ఎస్టీ మహిళలకు తక్షణం రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో స్థానిక జ్యోతిరావు పూలే విజ్ఞాన్ కేంద్రంలో ఆదివారం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ ఘటన జరిగి వారం రోజులు కావస్తున్న ఇంతవరకు ఎఫ్ఐఆర్ కాపీని ఇవ్వలేదన్నారు. బాధితులను హింసించిన మత్తి రాజా చంద్ తోపాటు అతని చెల్లెలు రాధిక, మోపిదేవి ఎస్సై, సచివాలయ మహిళ సంరక్షణ అధికారి స్రవంతి పై కూడా కేసు పెట్టి బాధ్యులుగా చేర్చాలని డిమాండ్ చేశారు. బాధితులను హింసించిన మద్దిరాజపై ఛార్జ్ షీట్ పోలీసులు బలంగా వెయ్యని కారణంగానే బెయిల్ దొరికిందని బెయిల్ రాకుండా జిల్లా కోర్టులో బలమైన చారి షీట్ను వెయ్యాలన్నారు. బాధిత మహిళలకు సాయంగా ఎనిమిది లక్షలు రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసును పోలీసుల విచారణలో కాకుండా కోర్టు పర్యవేక్షణలో జరగాలన్నారు బాధితులకు తక్షణం రక్షణ కల్పించాలని, పునరావాసం కల్పించాలని, రాచూరి దుర్గాదేవికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాక్ష్యాలు వీడియో, ఆడియో రూపంలో నమోదు చేయాలన్నారు. తక్షణ సాయాన్ని ఇంతవరకు కూడా అందించలేదని వెంటనే బాధితులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా కార్యదర్శి వి. జ్యోతి, అధ్యక్షులు బసవపూర్ణ,, ఐసీఈయు జనరల్ సెక్రెటరీ జి.కిషోర్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవిబాబు, శ్రామిక మహిళా కన్వీనర్ ధనశ్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్, న్యాయవాది ఎంపి కొండయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, అంగన్ వాడి యూనియన్ కార్యదర్శి రమాదేవి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. పవన్, ఎన్ పి ఆర్ డి నాయకులు లక్ష్మణ్, ఐద్వా పట్టణ కార్యదర్శి సుజాత, అధ్యక్షులు విజయలక్ష్మి, నాయకులు లక్ష్మీ, బులెమ్మ, పద్మ, కెవిపిస్ నాయకులు ఆనంద్ బెనర్జీ, శరత్ పాల్గొని ప్రసంగించారు.

కార్పొరేటర్‌ను అవమానించడం తగదు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం 19వ డివిజన్ తెలుగుదేశం పార్టీ మునిసిపల్ కార్పొరేటర్ దేవరపల్లి అనిత ఇంటిపక్కనే రోడ్ శంకుస్థాపన చేస్తూ కనీస సమాచారం ఇవ్వకపోవడం కార్పొరేటను అవమా నించడమే రాష్ట్ర సూర్య బలిజ సాధికార కన్వీనర్ రాళ్ల కొట్టు రాము, కార్పొరేటర్ దింటకుర్తి సుధాకర్ అన్నారు. శంకుస్థాపన చేసిన రోడ్ వద్ద కార్పొరేటర్ దేవరపల్లి అనితతో కలిసి నిరసన తెలియజేసి మీడియాతో మాట్లాడారు. ప్రోటోకాల్ విషయంలో ఇప్పటికే అనేక సార్లు అధికారులకు, పాలకులకు ఫిర్యాదు చేసామని, అయినా అవమానాలు తప్పడం లేదన్నారు. రాజ్యాంగ బద్దంగా గెలిచిన కార్పొరేటర్‌ను అధికారులు ఉద్దేశ పూర్వకంగా అవమానిస్తున్నారని, దీనిపై మానవ హక్కులు, ఎస్సి కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆదివారం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు,కృష్ణా గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావులు చేతుల మీదుగా అందజేశారు. చల్లపల్లి కి చెందిన ఇరువురుకి, ఘంటసాల కు చెందిన ఒకరికి 24,000, మోపిదేవికి చెందిన ఒకరికి 47,000 మొత్తం నలుగురికి రెండు లక్షల 61 వేల చెక్కులను అందజేశారు.

సమాజాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకం

• మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : యువత జీవితంలో ఇష్టపడి కష్టపడి జీవితంలో ఎదగటమే గాక, సమాజ అభివద్ధిలో భాగస్వాములు కావాలని భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ఆత్కూర్ స్వర్ణభారత్ ట్రస్ట్ లో ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఒకప్పుడు తన విద్యార్థి జీవితంలో కీలక పాత్ర పోషించిన సంస్థ అమతోత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా మాతభాషను మరువకూడదని దిశానిర్దేశం చేసిన ఆయన, మన మాత భాష తెలియని వారు నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా భారతదేశ పూర్వ వైభవాన్ని ప్రస్తావించిన ఆయన, "మనం భారతీయులకు ఎంతో రుణపడి ఉన్నాం. వారు మనకు ఎలా లెక్కించాలో నేర్పారు. అదే తెలియకపోతే ఇప్పటి వరకూ ప్రపంచంలో ఇంత శాస్త్రీయ పరిశోధన జరిగి ఉండేది కాదేమో" అన్న ఐన్ స్టీన్ మాటలను గుర్తు చేశారు. అన్ని రంగాల్లో భారతదేశం ఎదుగుతున్న విషయాన్ని ప్రస్తావించిన ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఇందులో యువత భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు. ఒత్తిడితో కూడిన జీవనశైలి, అనారోగ్య కరమైన ఆహారపు అలవాట్లు, చైతన్య రహితమైన పని విధానం... తదితర అంశాలు అనారోగ్యాలకు చేరువ చేస్తున్నాయని అన్నారు.ఈ నేపథ్యంలో యోగ, నడక, వ్యాయామం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు. అహారపు అలవాట్లు మారిపోయి, ప్రతి ఒక్కరూ ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి వైపు వెళుతున్నారని, ఈ పరిస్థితికి చరమ గీతం పాడి భారతీయ ఆహారపు అలవాట్ల మీద దష్టి కేంద్రీకరించాలని హితవు పలికారు. మన పెద్దలు కాలానుగుణంగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని మనకు సూచించారని, వారు చూపిన బాటలో ముందుకు సాగి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి షటిల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర స్థాయి షటిల్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు అవనిగడ్డ జిల్లా పరిషత్ హై స్కూలుకు చెందిన విద్యార్థిని ఎంపికైనట్లు పిడి ఎం. ఉదయ్ కుమార్ తెలిపారు. విజయవాడలో శనివారం నిర్వహించిన ఉమ్మడి కష్ణాజిల్లా స్థాయి షెడ్యూల్ బ్యాట్మెంటన్ సెలక్షన్లలో అవనిగడ్డ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని గంజాల అనూష ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. నవంబర్ 9 వ తేదీన విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి షెడ్యూల్ బ్యాడ్మింటన్ పోటీలలో అనూష పాల్గొనబోతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింహాద్రి రవీంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అనుషను, పిడి ఉదయ్ కుమార్ ను పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాస్ అభినందించారు.

పోటీలకు ఎంపికైన అనూష

ప్రతిఒక్కరి జీవితంలో యోగా అవసరం

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : ఆంధ్రప్రదేశ్ యోగ సభ సభ్యులు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు పొందటం మచిలీపట్నానికి గర్వకారణం అని ఆంధ్రప్రదేశ్ యోగ సభ ప్రధాన కార్యదర్శి, యోగ గురువు ఘంటసాల గురునాథ్ బాబు అన్నారు. మచిలీపట్నం చెందిన పలువురు అవార్డులు పొందిన సందర్భంగా ఆదివారం చింతగుంటపాలెం ఆంధ్రప్రదేశ్ యోగసభ కార్యాల యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గురునాథ్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగ ప్రక్రియ ఎంతో అవసరమని అన్నారు. నేడు మారుతున్న జీవన సరళిలో యోగ ప్రాముఖ్యత పెరిగిందని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపురావడం జరిగిందని ఆయన తెలియజేశారు. ముఖ్యఅతిథి ఉప జిల్లా విద్యాశాఖ అధికారి యు సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి స్కూలులో విద్యార్థి విద్యార్థులకు యోగ నేర్పడానికి కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతిరోజు గంట సేపు చేసే యోగ చేయడం ద్వారా మనిషి జీవితకాలం పెరుగుతుందని, ప్రతి ఒక్కరు యోగా నీ ఆచరించాలని అన్నారు. బొర్రా విఠల్ మాట్లా డుతూ ప్రతి స్కూలులో ప్రతివారం యోగా తరగతులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మచిలీపట్నంలోని ఎక్కువగా యోగ కేంద్రాలు పని చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నాయని అందుకు కషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ యోగ సభ అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో యోగా మరియు ఈత పోటీలలో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన ప్రధాన ఉపాధ్యాయురాలు సిహెచ్. సునంద, తాళ్లపాలెం టీచర్ కె. స్వర్ణలత బుద్దాలపాలెం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వివి మధుసూదన్ రావు, సీనియర్ ఆడిటర్ ఎస్. రమేష్ ను ఆంధ్రప్రదేశ్ యోగ సభ ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో లంకిశెట్టి బాలాజీ,రామిశెట్టి దుర్గాప్రసాద్ ముదిగొండ శాస్త్రి చింతాయ్య మాస్టారు,కొక మహేష్, పల్లపోతు కష్ణ ఇతర యోగ సభ సభ్యులు పాల్గొన్నారు.

రగ్గులు అందజేసిన శ్యామ్ కిషోర్ నాయుడు

రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని మండల పురంలో శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ఆదివారం మండల పురాన్ని సందర్శించి ఆ ప్రాంతంలోని 50 కుటుంబాల వారికి రగ్గులను అందజేశారు. చలికాలాన్ని దష్టిలో ఉంచుకొని వద్ధులు వితంతువులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మాజీ వార్డు సభ్యులు డేగల రాఘవ, తోట నరసింహంనాయుడు, విలియం కేరి, లీలా, ఫణీంద్ర, జె ఏడుకొండలు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: హనుమాన్‌జంక్షన్‌కు చెందిన కిరాణా వ్యాపారి అంత్యం గుప్త కుమార్తె తనుజ అనారోగ్యంతో హైదరాబాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. ఇటీవల గన్నవరం ఎమ్మెల్యే వంశీ మోహన్ హనుమాన్ జంక్షన్ వచ్చినప్పుడు జరిగిన ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ సమావేశంలో విషయం తెలుసుకున్న హనుమాన్ జంక్షన్ ప్రముఖులు కాకాని బాబు వెంటనే స్పందించి అనారోగ్యంతో ఉన్న ఆమెకు సహాయం చేయాలని నిర్ణయించుకుని 50,000 రూపాయలు అందిస్తానని ఎమ్మెల్యే వంశీ సమక్షంలో ప్రకటించారు. ప్రకటించిన విరాళాన్ని ఆదివారం కాకాని బాబు, కుమార్తె కాకాని భాగ్యలక్ష్మి తండ్రి అంత్యం గుప్తా సోదరుడు అంత్యం రాజాకు ఆర్యవైశ్య ప్రముఖులు, ఆల్ ఇండియా ఆర్యవైశ్య మహాసభ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైడి సుధాకర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు కాకాని బాబును కుటుంబ సభ్యులను అభినందించారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)** ఉంగుటూరు మండలం తరిగొప్పుల గ్రామంలో ఇటీవల తండ్రిని కోల్పోయిన గంప పావని, గంప పూజిత వారి చదువుల నిమిత్తం రూ.40,000 ఎమ్మెల్యే వంశీ ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్ర మంలో కోటగిరి రామ్మోహన్‌రావు, యాండ్రపు సూర్యనారాయణ, బాపూజీ, గంప చిన్న వీరయ్య, దాదాసాహెబ్ . చుక్క నాగ సతీష్, రౌతు నాగరాజు పాల్గొన్నారు.

బాలస్వామి మృతికి సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని సీతాలంక గ్రామానికి చెందిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్ పెదనాన్న కర్ర పెద్ద(76) ఆదివారం ఉదయం మరణించగా విషయం తెలిసిన వెంటనే మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పెద్ద బాలస్వామి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి మరో ధైర్యాన్ని చెప్పారు. ఆయన వెంట పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మేడికొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు. మృతుడికి నలుగురు కుమార్తెలు ఉన్నారు.

బాలస్వామి భౌతికయం వద్ద నివాళులర్పిస్తున్న బుద్ధ ప్రసాద్

రీసైక్లింగ్ ద్వారా వ్యర్థాల వినియోగం

- పైలెట్ ప్రాజెక్టు కింద జూపూడిలో చేపట్టేందుకు కసరత్తు
- స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహణ

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

సాలిడ్, లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎస్ఎల్ఆర్ఎం) ప్రాజెక్ట్‌ను తొలిసారిగా చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం ఆలోచనలు చేస్తోంది. అయితే జిల్లా వ్యాప్తంగా ఒకే సారి కాకుండా దశల వారీగా అమలు చేయాలని భావిస్తున్నారు. ముందు ప్రయోగాత్మకంగా ఒక ఏరియాలో దీనిని చేపట్టనున్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని జూపూడి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద దీనిని చేపట్టాలని నిర్ణయానికి వచ్చారు. ఇక్కడ వచ్చే ఫలితాలను బట్టి జిల్లాలోని ఇతర గ్రామాలకు ఈ ప్రాజెక్టును విస్తరించనున్నారు. ఆ మేరకు కసరత్తు చేస్తున్నారు. గ్రామ స్థాయిలో ఈ ప్రాజెక్ట్ ద్వారా ఘన, ద్రవ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం, దానిని తిరిగి ఉపయోగించడం, తద్వారా దాని నుండి ఆదాయాన్ని పొందడం లక్ష్యంగా పెట్టుకున్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని గ్రౌండ్ లెవెల్లో అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ఇంటింటికీ చెత్త సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి అభివద్ధి చేసిన వేస్ట్ టు వెల్త్ ప్లాంట్లు పంచాయతీలకు భారీగా సిబ్బంది అవసరం కావడంతో నిర్వహణ వారికి భారంగా మారింది. ఈ యూనిట్లలో చాలా వరకు పనికిరానివిగా మారిపోయాయి. అంతేకాకుండా స్థానిక సంస్థలు ఇప్పుడు వాటిని చెత్త వేయడానికి ఉపయోగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టు తెరపైకి తెచ్చారు. సైడ్‌డ్రెయిన్‌ల నుంచి వెలువడే ద్రవ వ్యర్థాలతో స్థానికులకు కూరగాయలు పండించేందుకు ఉపయోగపడే విధంగా ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్టును జిల్లా యంత్రాంగం రూపొందించింది. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ ప్రాజెక్ట్ ఉపయోగకరంగా ఉంటుందని, అందువల్ల దీనిని వీరి ద్వారా నిర్వహించాలని భావిస్తున్నారు. శుద్ధి చేసిన మురుగునీటిలో మొక్కల పెరుగుదలకు అవసరమైన పోషకాలు ఉంటాయి. కాబట్టి వీటిని చెరకు సాగుకు వినియోగించాలని ప్లాన్ చేస్తున్నారు. అంతేకాకుండా పార్కుల వద్ద వాటర్ ప్లాంట్లకు వీటిని ఉపయోగించనున్నారు. దీంతో పాటుగా ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్ట్‌లో మహిళలు శుద్ధి చేసిన నీటిని ఉపయోగించి కూరగాయలను పండించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నారు. మహిళలు ఆయా గ్రామంలోని ఇళ్ల నుంచి పండ్లు, కూరగాయల వ్యర్థాలను సేకరించి సొంతంగా కంపోస్ట్‌ను సిద్ధం చేసుకొని మొక్కలకు వేసి పంటలను సాగు చేయనున్నారు. ఇలా జిల్లాలో సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తృతం చేయాలని భావిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

పర్యవేక్షణ మెరుగుదలకు చర్యలు

రిలీవర్ పని చేస్తాడు. కుక్కలు, పశువులు, బెగ్గర్స్, అన్నోన్ వ్యక్తులను ఎప్పటికప్పుడు బయటకు తరలించడం జరుగుతుందన్నారు. గంగోత్రి సిటీ పోర్ట్ ఎంట్రన్స్‌లో మూడు షిఫ్టలలో ముగ్గురు సెక్యూరిటీ గార్డ్స్ పని చేస్తారు. ఇన్‌కమింగ్ గేట్ వద్ద ముగ్గురు, ఆఫ్ రిలీవర్ ఒకరు పని చేస్తున్నారు. వీరు కాకుండా బ్లేడ్ విన్నర్ స్కీమ్‌లో ఎనిమిది మంది వారి ట్రైనింగ్ పూర్తి చేసుకొని త్వరలో విధుల్లో చేరడం జరుగుతుంది. ఇద్దరు హెడ్ గార్డ్స్ పని చేస్తున్నారు.

ప్రశ్న: పిఎన్ బస్‌స్టేషన్‌కు రోజుకు వచ్చే సర్వీసుల ట్రిప్పులెన్ని?

పిఎన్ బస్‌స్టేషన్ నుంచి రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచే గాక, ఇతర రాష్ట్రాల సర్వీసులను కలుపుకొని రోజుకు 3,116 ట్రిప్పుల ద్వారా లక్ష మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తుండగా, సిటీ పోర్టు నుంచి 4,004 ట్రిప్పుల ద్వారా 79 వేల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుంటుంది.

ప్రశ్న: పిఎన్ బస్‌స్టేషన్ ప్రాంగణంలో స్టాల్స్ ఎన్ని? రాబడి ఎంత?

154 స్టాల్స్ ద్వారా రూ.1.80 కోట్లు రాబడి ప్రతి నెల ఆర్టీసికి వస్తుంటుంది. జరిమానా రూపంలో రూ.60 వేలు వస్తుంది. అంతేగాక కార్గో (వస్తు రవాణా) ద్వారా రోజుకు రూ.80 వేలు వస్తుండగా, నెలకు రూ. 2.40 కోట్లు రాబడి వస్తుంది. పిఎన్ బిఎస్ పరిధిలో 87 మంది సిబ్బంది సేవలు అందిస్తున్నారు.

ప్రశ్న: ఇంకా ఇతర సేవలు ఏవేమి అందుబాటులో ఉన్నాయి?

డబ్బు డిపాజిట్ కోసం ఒక ఎటిఎం పని చేస్తుంది. అలాగే ఆటో ఎనౌన్స్‌మెంట్, ఔట్‌పోస్టు పిఎస్, 12 ఎటిఎంలు, రెండు మెడికల్ షాపులు, నాలుగు క్లాక్‌రూమ్స్, నాలుగు అడ్వాన్స్ టికెట్స్ రిజర్వేషన్ కౌంటర్లు పని చేస్తున్నాయి.

నిధులు స్వాహా

బుక్ కీపర్లను విధుల నుంచి తొలగించారు. పర్యవేక్షణ చేయని నాగాయలంక, కోడూరు, నందివాడ సీసీలను సస్పెండ్ చేశారు. ఏడుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. స్వాహా చేసిన నిధులను సంబంధిత వ్యక్తుల నుంచి రికవరీ చేసేందుకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. రికవరీ కాని పక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు. వారికి ఆస్తులు ఉంటే ఆర్ఆర్ యాక్ట్ కింద ఆస్తులు స్వాధీనం చేసుకుని దుర్వినియోగమైన నిధులను వసూలు చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

బిజెపితో జత కడితే పతనం ఖాయం

బాబూరావు మాట్లాడుతూ విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించే ప్రజా రక్షణ భేరీ బహిరంగ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టిడిపి అధ్యక్షులు, మాజీ సిఎం చంద్రబాబునాయుడు అరెస్ట్ విషయంలో ప్రధాని మోడీ పాత్ర ఉందన్నారు. అటువంటి మోడీతో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జత కట్టి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసి, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపి పట్ల జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచించి ఆ కూటమి నుంచి బయటకు రావాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల సంక్షేమం దృష్ట్యా టిడిపి కూడా బిజెపికి వ్యతిరేకంగా స్పష్టమైన తన వైఖరిని ప్రకటించాలని కోరారు. మోడీ విధానాల వల్ల రాష్ట్రం సర్వనాశనం అయినా సిఎం జగన్ మోడీ ముందు మోకరిల్లుతున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువులు, ఇంటి పన్నులు, విద్యుత్ భారాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ, జగన్ పాలన కారణంగా పేద, మధ్యతరగతి ప్రజలు బతకలేని పరిస్థితికి నెట్టబడ్డారని పేర్కొన్నారు. మోడీ, జగన్ కలిసి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ఎంతో ప్రాధాన్యత కల్గిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధాని అమరావతిపై మోసం చేశారన్నారు. ప్రజాస్వామ్యాన్ని సిఎం జగన్ ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. మోడీ, జగన్ విధానాలను వచ్చే ఎన్నికల్లో ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ బిజెపిని గద్దె దించాల్సిన సమయం వచ్చిందన్నారు. మతతత్వం, కులతత్వంతో దేశాన్ని పాలిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలపై పదహారు వేల కోట్ల రూపాయల పన్ను భారాలు మోపారన్నారు. జగన్, మోడీ విధానాలను చిత్తుగా ఓడిస్తేనే భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.కృష్ణ, నాయకులు కోరాడ రమణ, టి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ: నవంబర్ 15న స్థానిక ఎంబి స్టేడియంలో జరుగుతున్న సిపిఎం ప్రజా రక్షణ భేరి బహిరంగ సభలో ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక బిఆర్‌టిఎస్ రోడ్డులోని నండూరి ప్రసాద్‌రావు భవన్‌లో ఆటో కార్మికుల సమావేశం జరిగింది. అనంతరం బహిరంగ సభ కరపత్రాలు, బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులు తీసుకొస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను బడా పెట్టుబడుదారుల అనుకూలంగా మారుస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం బిజెపి అడుగుజాడల్లో నడుస్తూ మన రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసినా నోరు మెదపకుండా రాష్ట్రంలో కరెంటు చార్జీలు, చెత్త పన్ను, ఆస్తి పన్ను ల పేరిట ప్రజలపై భారాలు మోపుతున్నారని ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 15.న జరిగే ప్రజారక్షణ భేరి బహిరంగ సభలో ఆటో, మోటార్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం ఎన్.టి.ఆర్ జిల్లా కమిటీ సభ్యులు కె. దుర్గారావు, ఆటో వర్కర్స్ యూనియన్ శాఖ కార్యదర్శి ఎం. హనుమంతరావు, సభ్యులు డి. కోటయ్య, వై. దుర్గారావు, జె. సూర్యనారాయణ,ఎస్. సాంబశివరావు,యు. నాగరాజు, డి. కాళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం,అసమానతలు లేని అభివద్ధి కోసం నవంబర్ 15న జరిగే సిపిఎం ప్రజా రక్షణ భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 62వ డివిజన్ ప్రకాష్ నగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కారానికి, అసమానతలు లేని అభివృద్ధి కోసం వచ్చే నెల 15న జరిగే ప్రజారక్షణ భేరి కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు ప్రజలను కలవరపరుస్తున్నాయన్నారు. ఎవరో వచ్చి మనల్ని ఉద్ధరిస్తారని ఎదురు చూసే కన్నా మన బ్రతుకులను, రాష్ట్ర భవిష్యత్తును సక్రమ మార్గాన నడిపించడానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో మునుపెన్నడూ లేనంతగా గ్యాస్, పెట్రోల్,నిత్యవసర సరుకులు ధరలను ఇబ్బడి ముబ్బడిగా పెంచిందన్నారు. దీని వల్ల పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాల నినాదాలు అటకెక్కించి నిరుద్యోగస్థాయిని తారస్థాయికి పెంచి నిరుద్యోగ ఆత్మహత్యలకు పురిగొల్పిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ నాయకులు చింత శ్రీనివాస్, యన్.నాగేశ్వరరావు, రమ్య కుమారి, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

పని భారం... చాలీచాలని వేతనాలు

- ఆశాలకు ఉద్యోగ భద్రత కరువు
- అధికారులు, రాజకీయ నాయకుల వేధింపులు
- పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి-నందిగామ

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు పెంచకుండా పని భారాన్ని పెంచడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో కలిపి సుమారు 3 వేలకు పైగా ఆశ వర్కర్లు ఉన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పనులు ఆశా వర్కర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తెల్లవారుజామున ప్రారంభమవుతున్న వారి పనిదినం రాత్రి 8 గంటల వరకు సాగుతుంది. పని ఒత్తిడి తట్టుకోలేక జగనన్న సురక్ష కార్యక్రమంలో కృపమ్మ అనే ఆశ వర్కర్ ప్రాణాలు వదిలిన సంఘటన విధితమే. జిల్లాలో పలువురు ఆశా వర్కర్లకు వెట్టి చాకిరీకి గురై మానసిక వేదనకు గురౌతున్నారు. ఆశవర్కర్లకు కనీస శిక్ష ఇవ్వకుండానే వివిద యాప్ లలో సమాచారం అప్లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశిస్తుంది. తమ పరిధిలోని ఆవాసాల్లో గర్భిణీలు బాలింతలు శిశు వులకు గడువులోగా వైద్యం అందేలాగా చేయడం, ప్రభుత్వ ఆసుపత్రిలలో కాన్పుల అయ్యేలా చూడటం, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు తరలించడం ఆశా వర్కర్ల విధులు. మధుమేహం రక్తపోటు తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలవారి మాత్రలు ఇవ్వడం కొత్తగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా సర్వే కోసం రెండు మూడుసార్లు ఇంటింటికి వెళ్లి ఆశావర్కర్లు ప్రజలకు పరీక్షలు చేయడం జరిగింది.

వైద్య ఆరోగ్య శాఖ వారు ఆశా వర్కర్లకు నాసిరకం ఫోన్‌లు ఇచ్చింది. 2జి సిమ్స్ ఇచ్చి 14 రకాల యాప్ లు, 26 రికార్డులు డౌన్లోడ్ చేసుకోవాలని ఆదేశించింది. నెట్వర్క్ సమస్యల వల్ల పల్లెల్లో ఫోన్లు పనిచేయక ఆశ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ ఇచ్చిన ఫోను పనిచేయకుంటే సొంత ఫోను నుండి వివరాల పంపాలంటే ఆశా కార్యకర్తలపై అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. బయట వారికి నెలకు రూ.2 వేలు సొంతంగా వెచ్చించవలసి వస్తుంది. ఒకరోజు సెలవు కోరినా గంట అనుమతి కోసం అయినా అధికారులు దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిందే. ఎక్కడ సమావేశం ఉన్న వ్యయ ప్రయాసలు కోర్చి వెళ్లవలసి ఉంటుంది. గర్భిణీలు, బాలింతలుగా ఉన్న ఆశా వర్కర్ల పరిస్థితి మరీ దారుణం. ప్రభుత్వ సిబ్బంది ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచిన ప్రభుత్వం ఆశ వర్కర్లకు మాత్రమే 60 సంవత్సరాలకే రిటైర్మెంట్ ఇస్తుంది.

ఆశా వర్కర్ల పై రాజకీయ వేధింపులు

ఆశా వర్కర్స్ లను అధికారులు, రాజకీయ నాయకులు ప్రత్యక్షంగా పరోక్షంగా వేధింపులకు గురి చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు తమకు నచ్చినట్లుగా ఆశా వర్కర్ల పని చేయకపోతే విధుల్లోకి

నందిగామలో ఆశా వర్కర్ల ఆందోళన (ఫైల్ ఫోటో)

రావద్దంటూ హుకుం జారీ చేస్తున్నారు. అధికారులు మాత్రం చెప్పినట్లు పనిచేయకపోతే సస్పెండ్ చేస్తామంటూ మెమోలమెమోలు జారీ చేస్తున్నారు.

కనీస ఉద్యోగ భద్రత లేదు

ఎ.కమల ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి

ఎన్టీఆర్ జిల్లాలో 1400 మంది కష్ణాజిల్లాలో 16 మంది ఆశా వర్కర్లకు కనీస ఉద్యోగ భద్రత లేదు వారి చేత అధికారులు వెట్టి చాకిరి చేస్తున్నారు. వివిధ రకాల యాప్స్ పేరుతో వారితో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు. కనీస వేతనం ఇవ్వడం లేదు. ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలి. సెకండ్ ఏఎన్ఎం గా ప్రమోషన్ ఇవ్వాలి. అధికారులు రాజకీయ నాయకుల వేధింపులు లేకుండా చేయాలి. 010 ద్వారా ప్రతినెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలి.

అసమానతల్లేని అభివృద్ధి కోసం కలిసిరండి

• సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో వచ్చే నెల 15న సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా రక్షణ భేరీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ 63వ డివిజన్ సుందరయ్య నగర్‌లో ఆదివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ...వచ్చే నెల 15న జరిగే ప్రజారక్షణ భేరి బహిరంగ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని వైఎస్ జగన్మో హన్‌రెడ్డి ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధా నాలు అనుసరిస్తున్నాయని విమర్శిం చారు. దేశాన్ని కరోనా వదిలినా.. బీజేపీ మోడీ మాత్రం దేశానికి శనిలా పట్టి పీడిస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్ర సర్వనాశనం అయ్యిందన్నారు. అయినా సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రధాని మోడీ ముందు మోకరి ల్లుతున్నారని విమర్శిం చారు. నిత్యవసర వస్తువులు, ఇంటి పన్నులు, విద్యుత్ భారాలు పెరిగిపో యాయని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి ప్రజలు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు. మోడీ, జగన్ విధానాలను వచ్చే ఎన్నికలలో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీతో జత కట్టిన పార్టీలకు కూడా ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. చంద్రబాబు అరెస్టు వెనుకాల మోడీ పాత్ర ఉందన్నారు. బిజెపి పట్ల జనసేన పవన్ కళ్యాణ్ ఆలోచించాలని, బీజేపీ కూటమి నుంచి బయటకు రావాలన్నారు. టిడిపి కూడా బిజెపికి వ్యతిరేకంగా స్పష్టంగా పోరాడాలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.శ్రీదేవి మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ పాలనలో ఆడవాళ్ళ పై అత్యాచారాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.బిజెపి పార్టీలో ఎక్కువమంది పార్లమెంట్ సభ్యులు నేరచరిత్ర కలిగిన వారున్నారు. బిజెపి ప్రభుత్వ పాలనలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆడపిల్లలపై అత్యాచారాలు, దళితులపై దాడులు తీవ్రంగా జరుగుతున్నాయన్నారు. నూతన ఎడ్యుకేషన్ పాలసీ తీసుకువచ్చి కేంద్రం బాల కార్మికులను తయారు చేస్తుందన్నారు. కేంద్రం అమలు చేసే ప్రజా వ్యతిరేక పాలసీలకు జగన్ ప్రభుత్వం అడుగులకు మడుగులు ఒత్తుతుందన్నారు. వైసిపి పార్లమెంట్ సభ్యులు ఎక్కువమంది ఉన్న ప్రత్యేక హెూదా, విభజన హామీలు అడిగే దిక్కులేకుండా పోయిందన్నారు. మోడీ విధా నాలకు తొత్తులుగా మారి తెలుగువాళ్ల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారన్నారు. జగన్, మోడీ విధానాలను చిత్తుగా ఓడిస్తేనే భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణ జిల్లా కమిటీ సభ్యులు కె.దుర్గారావు,డివిజన్ నాయకులు యన్.నాగేశ్వరరావు, సాంబిరెడ్డి,ఎల్. నిర్మల, పి.జగన్, యు. పూర్ణచంద్రరావు, ఎ.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపైకి డ్రైనేజీ నీరు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బెంజిసర్కిల్ సమీపంలోని 9వ డివిజన్ నందు సులభ్‌కాంప్లెక్స్ రోడ్డులో డ్రైనేజీ పొంగి కాలువలు పారుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని , మురుగునీరు రోడ్లపై నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు నగర నాయకులు విబి రాజు అన్నారు. పటమటలంక నుండి ప్రధాన వీధి గుండా బెంజిసర్కిల్, మీదుగా వెళ్లాలంటే ఇదే ప్రధానమైన రహదారి అన్నారు. ఈరోడ్డుపైనే విద్యార్థులు, పాదా చారులు, వాహనదారులు వెళ్లాలంటే మురుగునీరు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. తాత్కాలికంగా డ్రైనేజీ వెహికల్‌తో వచ్చి క్లీన్ చేసి వెళుతున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని అన్నారు. దీని వలన రాత్రి సమయాలలో దోమలతో పాటు, తీవ్ర దుర్గంధం వస్తుందని స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

మహిళలకు రుణాలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఋణమేళాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సెంట్రల్ ఆఫీస్ విజిలెన్స్ డిపార్టుమెంట్ ఎజిఎం సచిన్‌దేవ్ అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం రీజనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో పోరంకి బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు ఋణమేళా, కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅ తిథిగా పాల్గొన్న సచిన్‌దేవ్ మాట్లాడుతూ వివిధ బ్యాంకు పథకాలు, బంగారు రుణాలు, గృహ ఋణాలు, విద్యా ఋణాలు, పొదుపు సంఘాల ఋణాల గురించి వివరించారు. ఈసమావేశంలో 35 గ్రూపులకు సంబంధించి సుమారు 5 కోట్ల ఋణాలను మంజూరుచేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీసు రీజనల్ హెడ్ కె.వెంకటరావు, విజయవాడ జోనల్ విజిలెన్స్ ఆఫీసర్ ఎన్.ఎల్. గోపాలకృష్ణ, మచిలీపట్నం రీజన్ విజిలెన్స్ ఆఫీసర్ కె. వెంకటరాజు, పోరంకి బ్రాంచి మేనేజర్ ఎస్.నందకృష్ణ పాల్గొన్నారు.

సాగునీరందించాలని రైతుల ఆందోళన

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: వరిపంటకు సాగు నీరందక ఎండిపోతోందని కాకులపాడు, కానుమోలు, దంటగుంట్ల తదితర గ్రామాల రైతులు ఆదివారం రాత్రి పెరికీడు వద్ద ఏలూరు కాలువపైగల కాకులపాడు ఛానల్ వద్ద అందోళనకు దిగారు. కాకులపాడు ఛానల్ పరిధిలో 8గ్రామాల్లో 9వేల ఎకరాలకు పైగా వరిపంట పొట్టదశలో ఉందని వారబందీ విధానంలో ఇప్పుడు కాలువ కట్టివేస్తే పంట ఎందుకూ పనికిరాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అదే సమయంలో కాలువ కట్టివేసేందుకు వచ్చిన ఇరిగేషన్‌మాస్తా అక్రమ్, అక్కడే ఎమ్మెల్యే వంశీ సహకారంతో ఏర్పాటు చేసిన 10 స్పీడ్ మోటార్లకు వెలుతున్న కరెంటుఫీజులు తీసివేయడంతో వాగ్వివాదం చెలరేగింది. రైతుల ద్వారా సమాచార మందుకున్న కాకులపాడు సర్పంచ్ కాజ ప్రసాద్, నక్కా గాంధీ, అరిగెల రాజా ఘటనాస్థలానికి వచ్చారు. వరిపంట ఎండిపోతోందని కాలువలో నీరు మోటార్లు ద్వారా అందిస్తుంటే ఫీజులు పీకడమేమిటంటూ ప్రశ్నించడంతో కొంతసేపు గట్టిగా వాగ్వివాదం చెలరేగింది. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకే తాను పనిచేస్తానని చెప్పి అక్రమ్ ఛానల్గేటుకు లాకు వేసి అక్కడినుండి వెళ్లిపోయాడు. దీనిపై ఆగ్రహించిన రైతులు డీఈ ఇక్కడికి వస్తేనే అందోళన విరమిస్తామని లేదా గేట్లు బద్దలు కొట్టయినా నీరుమళ్లిస్తామ నడంతో ఎస్సై జనార్ధన్ అడ్డుపడి ఇరిగేషన్ అధికారులకు ఫోన్లో సరిస్థితిని వివరించారు. రాత్రి 8:45గంటలకు ఘటనా స్థలానికి వచ్చిన డీఈ కొడాలి బాబు రైతులకు నచ్చచెప్పేందుకు ప్రయత్నించారు. కాకులపాడు ఛానల్ కింద ఉన్న ఆయకట్టుఅంతా మెరక పొలాలని, మీరందించే నీరు పొలాలకు కూడా చేరడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోతున్న పంటలకు నీరు శాయశక్తులా కషి చేస్తున్నామని డీఈ తెలిపారు. ఆయకట్టుకు నీరందించే బాధ్యత నాది అని డీఈ కొడాలి బాబు హామీ ఇచ్చినా రైతులు సంతప్తి చెందక ఎప్పుడో ఇవ్వడం కాదని, మీ సమక్షంలోనే ఇప్పుడే ఛానల్ గేటుకు 2 అడుగుల మేర ఎత్తాలని డిమాండ్ చేశారు. రైతుల పరిస్థితి అర్థం చేసుకున్నానని కాకులపాడు చానల్ గేటు ఎత్తమని ఏఈ శ్రీనివాసరావుకు డీఈ మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఎస్సై ఏడీఎల్ జనార్ధన్ పర్యవేక్షణలో ఏఈ శ్రీనివాసరావు లాకు తీసుకువచ్చి ఛానల్ గేటును ఎత్తడంతో రైతులు శాంతించి ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో దంటగుంట్ల, రంగయ్య ప్పారావుపేట, కానుమోలు కాకులపాడు, తదితర 8 గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న డిఇ కొడాలి బాబు

ముగిసిన వర్క్‌షాపు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : ఆధునిక కాలంలో ప్రబలుతున్న జాతి, మత, విద్వేషాలకు జాతీయ, అంతర్జాతీయ సమస్యలకు హ్యూమనిజమే సరైన పరిష్కా రమని ఇండో జర్మన్ యూత్ ఎక్సేంజ్ కార్యక్రమానికి లీడర్ డాక్టర్ వోకర్ ముల్లర్ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల నాస్తిక కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగు తున్న ఇండో జర్మన్ యువతతో కలసి నిర్వహిస్తున్న వర్క్‌షాపు ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రదాన వక్తగా పాల్గొన్న డాక్టర్ వోకర్ ముల్లర్ మాట్లాడుతూ మానవ వాదంతో పాటు నవపంథాలో ఆలోచిస్తున్న యువశక్తి కూడా ఇందుకు ఎంతో తోడ్పడుతుందన్నారు. యువతలో మానవ విలువలతో కూడిన చైతన్యం తీసుకురావడానికి హ్యూమ నిస్టులంతా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాస్తిక కేంద్రం, వాసవ్య మహిళా మండలి, గుంటూరులోని సిమ్స్ కాలేజి, పివిపి సిద్దార్ద కళాశాల, ఎస్ఆర్ఎం యూనివర్శిటీ విద్యార్థులు పాల్గొన్నారు నాస్తిక కేంద్రం చైర్మన్ డాక్టర్ సమరం, గుంటూరులోని సిమ్స్ అధినేత డాక్టర్ బి.శివ శిరీష, పాల్గొనగా రశ్మి వర్క్‌షాపుకు సంచాలకులుగా వ్యవహరించారు.

వెంకటేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి-పమిడిముక్కల : గురజాడ వెంకటేశ్వరరావు సమాజానికి చేసిన సేవలను గుర్తింపుగా ఆయనకు బహుజన సాహిత్య అకాడమీ పురస్కారాన్ని అందజేశారని బహుజన సాహిత్య అకాడమీ సభ్యులు జంపాన శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని గురజాడ గ్రామంలో గురజాడ వెంకటేశ్వరరావును సన్మానించారు. రోడ్ల నిర్మాణంలో కరెంటులో పేద విద్యార్థులు చదివించడం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో మంచి రచనలు సాహిత్యాలు చేసిన గురజాడ వెంకటేశ్వరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి రామచంద్రరావు, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, సీనియర్ జర్నలిస్టు శివలింక శంభుప్రసాద్, రాజులపాటి వెంకటస్వామి, శివపార్వతి, ఉమా పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామసభ

ప్రజాశక్తి-మోపిదేవి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం ద్వారా ప్రజలను చైతన్య పరచడం కోసం ఆదివారం సాయంత్రం మోపిదేవి మండలం మేరకనపల్లిలో సిపిఎం శ్రేణులు గ్రామసభ నిర్వహించాయి. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశం అంటేలా పెంచి పేదవాడి జేబులు గుల్ల చేస్తున్న కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్లాది రూపాయల రుణాలను కార్పొరేట్లకు మాఫీ చేయడం వెనక దాగి ఉన్న మర్మాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చౌటుపల్లి రవి, మండల సిపిఎం కార్యదర్శి ఆదిశేషు, నిర్మల, సిఐటియు నాయకులు రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక పడమర వీధిలో జనసేన ప్రాంతీయ కార్యాలయాన్ని ఆదివారం జనసేన కృష్ణాజిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాటాడుతూ అవనిగడ్డ నియోజకవర్గం జనసేనకు బలమైన నియోజక వర్గం అన్నారు. జనసేన టిడిపి ఉమ్మడి కార్యాచరణలో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గం లో గడపగడపకు కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు ,మండలపార్టీ అధ్యక్షులు విమల్, ఆండ్రాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రజలకు మేలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవ రత్నాలతో ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని కృష్ణాపురం కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు తమ్మా అప్పిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అయినపూర్‌లో పాఠశాల అభివృద్ధి, రోడ్ల నిర్మాణం, తాగునీటి సమ స్యలు రాకుండా చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. కోపరేటివ్ బ్యాంకు ద్వారా రైతులు కావలసిన ఎరువులు పురుగు మందులు రుణాలు అందజేస్తు న్నామని తెలిపారు. గ్రామ సర్పంచ్ కొండ జయలక్ష్మి గ్రామాభివద్ధికి పాటు పడుతున్నారన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ గడప గడపకు కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కరిస్తున్నారని కొనియాడారు.

6 నుంచి టైలరింగ్ కొత్త బ్యాచ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ : మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నవంబర్ 6వ తేదీ నుంచి టైలరింగ్ కొత్త బ్యాచ్‌ను ప్రారంభిస్తున్నట్లు ఎంబివికె మహిళా శిక్షణా విభాగం ఇన్‌ఛార్జి పి విజయ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ..ఎంబివికెలో మహిళా శిక్షణా విభాగంలో వివిధ రకాల శిక్షణలు ఇస్తున్నామన్నారు. టైలరింగ్, బ్యూటీషియన్, ఎంబ్రాయిడరి, పెయింటింగ్, మిషన్ ఎంబ్రాయి డరీ వంటి శిక్షణలు ఇచ్చి సర్టిఫికెట్స్ ఇస్తున్నామన్నారు. టైలరింగ్ శిక్షణలో ఇప్పటికీ తొమ్మిది బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. నవంబర్ 6 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే శిక్షణలో ఆసక్తి గలవారు నవంబర్ ఐదవ తేదీలోపుగా తమ తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు. గవర్నర్‌పేట, ఆకుల వారి వీధి, రాఘవయ్యపార్కు సమీపంలోని ఎంబివికె ఆఫీసులో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఏదేని సమాచారం కోసం ఫోన్ నెంబర్: 0866-2578944, 9490098021 కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

స్వచ్ఛతా ఫ్రీడమ్ ర్యాలీ

ప్రజాశక్తి - గుడివాడ : ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా స్వచ్ఛతా ఫ్రీడమ్ రన్ ఫర్ 4.0 కార్యక్రమాన్ని పరిశోధనా సంస్థ అసిసెంట్ డైరెక్టర్, ఇన్‌చార్జి డాక్టర్ బి.యస్.జె రాజకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ సంస్థ ఆదేశాల మేరకు పట్టణంలోని నెహ్రూచౌక్ వరకు వాకథాన్ ర్యాలీలో పాల్గొనడం జరిగిందన్నారు. తొలుత డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కాలేజ్ విద్యార్థులు, సిబ్బంది స్థానిక పరిశోధనా సంస్థ నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కిషన్‌బానోత్, రాజశేఖర్, సాంబమూర్తి, కాళాశాల ప్రిన్సిపల్ డా.శ్రీనివాసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న బ్యాంకు అధికారులు

వాక్‌థాన్ అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీస్ విజయవాడ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ – 2023లో భాగంగా ఆదివారం నగరంలో వాక్‌థాన్ రన్‌ను నిర్వహించారు. ఈరన్ గుణదల బిఆర్‌టిఎస్ రోడ్డు నుండి శారద కళాశాల వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు విజయవాడ జనరల్ మేనేజర్ ఎం.రవీంద్రబాబు, రీజనల్ హెడ్ శ్రీధర్, విజిలెన్స్ డిపార్టుమెంట్ నుండి సచిన్ దేవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా విజిలెన్స్ అవగాహానా కార్యక్రమం సందర్భంగా బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ధంతేరాస్ స్టోర్‌లో ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దీపావళి పండుగ సందర్భంగా అమెజాన్ ధంతేరాస్ స్టోర్‌లో ప్రత్యేకంగా ఆఫర్లు అందిస్తున్నామని రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ధంతేరాస్ స్టోర్‌లో బంగారు, వెండి నాణేలు, పండుగ ఆభరణాలు, పూజా వస్తువులు, కిరాణా సరుకులు, గృహావసర వస్తువులు, గృహావసర వస్తువులు, గృహాలంకరణ వస్తువులు, ఎలక్ట్రానిక్స్ వస్తువులలో ఆఫర్లు అందించనున్నటు తెలిపారు. ఎస్‌బిఐ క్రెడిట్, డెబిట్ కార్డులు, ఈఎంఐ లావాదేవీల మీద 10 శాతం తక్షణ తగ్గింపుతో పాటు ఇతర ప్రముఖ డెబిట్, క్రెడిట్ కార్డుల మీద అద్భుతమైన ఆఫర్లు అందిస్తున్నామని తెలిపారు. పండుగ సీజన్ సందర్భంగా గిఫ్ట్ కార్డుల మీద గరిష్టంగా 10 శాతం తగ్గింపుతో అందించనునట్లు తెలిపారు. యూపీఐ ద్వారా డిజిటల్ బంగారం కొనుగోలు చేసినపుడు 5వేలు వరకు గరిష్టంగా ఐదు శాతం క్యాష్ బ్యాక్ పొందవచ్చని తెలిపారు. వివరాలకు అమెజాన్ స్టోర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

కూచిపూడిలో పేట విద్యార్థుల ప్రపంచ రికార్డ్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని త్రినేత్ర ఆర్ట్స్ అకాడమికి చెందిన విద్యార్థులు ఐ సిఎండిఎ (ఇంటర్నేషనల్ క్లాసికల్ డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ) కర్ణాటకకు చెందిన వారు ఈ నెల 15న నిర్వహించిన కూచిపూడి నాట్యవిభాగంలో అయిగిరినందిని అనే అంశంలో జగ్గయ్యపేట పట్టణానికి చెందిన త్రినేత్ర ఆర్ట్స్ అకాడమీ వారు పాల్గొన్నారు. అందులో 10 మంది విద్యార్థులు ప్రపంచ రికార్డ్సను సాధించారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఆశ్రిత, భవ్య శ్రీ, కుందన ప్రియ, దక్షిణ్య, పర్మిక, చరణి తదితరులు ఆన్లైన్ నత్య తరగతుల్లో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రపంచ రికార్డ్స్ పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, త్రినేత్ర ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు భారతీదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేస్తున్న సామినేని ఉదయభాను

అను ఇనిస్టిట్యూట్‌లో హెల్ప్‌లైన్ ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా అను ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరో అండ్ కార్డియాక్ సైన్సెస్ వారు ఓ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పక్షవాతంగా పిలువబడే బ్రెయిన్ స్ట్రోక్ బారినపడినవారికి తక్షణ వైద్య సేవలందించేందుకు గానూ... ప్రత్యేక హెల్ప్‌లైన్ 9542108108 నెంబరుతో పాటు, స్ట్రోక్ కేర్ ఆన్ వీల్స్ పేరుతో పక్షవాత చికిత్సా వాహనాన్ని ఆవిష్కరించారు. ఈ స్ట్రోక్ హెల్ప్‌లైన్ సేవలను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది ఆదివారం ప్రారంభించారు. ఎనికేపాడులోని అను ఇనిస్టిట్యూట్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మల్లాది విష్ణు మాట్లాడుతూ, స్ట్రోక్ కారణంగా అనేక మంది శాశ్వత అంగవైకల్యానికి గురై, వారి కుటుంబాలు ఛిద్రమవుతున్నాయని తెలిపారు.. స్ట్రోక్ బారినపడినవారికి సత్వర చికిత్స అందించడం కోసం హెల్ప్ లైన్ సేవలను అందుబాటులోకి తేవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలకు తోడు, అను గ్రూప్ వంటి ప్రతిష్టాత్మక వైద్య సంస్థలు చేపడుతున్న హెల్ప్ లైన్ వంటి కార్యక్రమాలు

హెల్ప్‌లైన్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ మల్లాది విష్ణు

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని త్వరలోనే నెరవేరేలా చేస్తాయని అన్నారు. అను ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్ట్రోక్ హెల్ప్ లైన్ 9542108108 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జి.రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్లు డాక్టర్ విశ్వేశ్వరరావు, డాక్టర్ దుర్గానాగరాజు, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రవికుమార్, న్యూరో సర్జన్ డాక్టర్ తీగల రమేష్, న్యూరాలజిస్ట్ డాక్టర్ సౌమ్య మేదరమెట్ల, న్యూరో సర్జన్ డాక్టర్ సాయికష్ణ, ఇంటర్వెన్షనల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ సయ్యద్ జాఫర్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్ట్రోక్ డేపై ర్యాలీ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అంతర్జాతీయ స్ట్రోక్ డే సందర్భంగా కామినేని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కానూరు ప్రధాన కూడలి దగ్గర నుంచి తాడిగడప సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూరాలజిస్ట్‌లు డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ కష్ణవేణి మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలిలో రకరకాల వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఇందులో ముఖ్యంగా గుండె, బ్రెయిన్‌కు సంబంధించి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. హార్ట్ స్ట్రోక్ మనకు చాతి నొప్పి, ఆయాసం వలన వస్తాయని వాటిని మనం త్వరగా గ్రహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వాటి నుంచి దూరంగా ఉండొచ్చని అన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ గుర్తించడం చాలా కష్టమని, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు కొన్ని క్షణాల్లో లక్షల కొద్ది న్యూరాన్స్ చనిపోతాయని తెలిపారు. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు చాలా ఫాస్ట్‌గా సంప్రదించాలని అన్నారు. వీటి సింటమ్స్ మూతి వంకరగా ఉండటం, చేతుల్లో పట్టు తప్పటం వంటివి మనకు సూచనలుగా

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పరిగణించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. క్లస్టర్ హెడ్ సునీల్ కుమార్ మాట్లాడుతూ కామినేని హాస్పిటల్‌లో నిపుణులైన న్యూరో డాక్టర్స్ టీం ఉన్నారని సరైన సమయంలో హాస్పిటల్ తీసుకువస్తే త్వరిత గతిన సేవలు అందించి స్ట్రోక్ వల్ల వచ్చే ఇబ్బందులను కట్టడి చేయగలమని తెలిపారు. వచ్చేవారం రోజులు పాటు ఉచిత న్యూరాలజీ హెల్త్ చెకప్ సేవలు కామినేని హాస్పిటలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామినేనిహాస్పిటల్స్ వైద్య సిబ్బంది, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

ఇంటర్ జోనల్ లెవల్ క్రికెట్ పోటీలకు జగ్గయ్యపేట విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : బివి.సాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో క్రికెట్ శిక్షణ పొందిన క్రీడాకారులు అండర్ 16 సెంట్రల్ జోన్ జట్టుకు ఎంపికయ్యారు. వీరిలో అమ్మాని కాలేజ్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఆల్ రౌండర్ రాజేష్, వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ శ్రీ నాగార్జున హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఇరువురు ఉన్నారు. నవంబర్ 1 నుండి 10 వరకు నెల్లూరులో జరిగే ఇంటర్ జోనల్ లెవల్‌లో నార్త్ జోన్, సౌత్ జోన్ జట్లతో తలపడతారు.

31న మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కష్ణ ఎన్టీఆర్ జిల్లాలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు అక్టోబర్ 31వ తేదీ అనగా మంగళవారం విజయ వాడలోని ఉపాధి కల్పన కార్యాలయ అవరణలో మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ జాబ్‌మేళాలో యాక్సిస్ బ్యాంక్, ఎయిర్టేల్ పేమెంట్ బ్యాంక్, రిలయన్స్ జియో ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్స్, బజాజ్ అలియాజ్, వరుణ్ మారుతీ, పద్మజ సుజుకీ,వరుణ్ బజాజ్ వంటి కంపెనీల్లో సర్వీస్ రీజినల్ హెచ్.అర్, రిలేషన్ షిప్ ఆఫీసర్, సేల్స్ ఎగ్జక్యూటివ్, టీమ్ లీడర్,ఛానల్ సేల్స్ లీడ్,సేల్స్ మేనేజర్, టెర్రిటరీ సేల్స్ ఎగ్జక్యూటివ్, సర్వీస్ అడ్వైసర్, అసిస్టెంట్ టెక్నీషియన్,సేల్స్ అడ్వైసర్ మరియు డెంటర్స్, పెంటర్ తదితర పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా ఇన్ మెకానిక్స్ మరియు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 నుండి 27 సంవత్సరాల లోపు నిరుద్యోగులు పూర్తి బయోడేటా, ధవపత్రాలు జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూకి హాజరుకావాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 12000 నుండి 18000 వరకు వేతనం లభిస్తుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు www.http://www.ncs.gov.in వెబ్సైట్‌లో వివరాలను నమోదు చేసుకోగలరని తెలిపారు. ఇతర వివరాలకు 8142416211 నెంబర్‌లో సంప్రదించొచ్చని చెప్పారు.

ముగిసిన దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మార్కెట్ సెంటర్‌లో మహాలక్ష్మి బొడ్డురాయి సెంటర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సంతర్పణను కొండపల్లి మున్సిపాలిటీ వైసిపి చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసి కొండపల్లి టౌన్ అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య, పల్లపోతు బ్రహ్మాజీ, ఎం.డి.ఆరీఫ్, హరికష్ణ, మహాలక్ష్మి బొడ్డు రాయి సెంటర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

1 నుండి సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నీ

విజయవాడకు రానున్న 2 వేల మంది

మూడు చోట్ల నిర్వహణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎపి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుంచి 8 వరకు నగరంలో ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ముక్కల ద్వారకానాథ్ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఓ హోటల్‌లో టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టోర్నమెంట్‌లో దేశం నలుమూలల నుంచి 2200 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రారంభ సభలో సజ్జల రామకష్ణా రెడ్డి, మంత్రి జోగి రమేష్, మేయర్, ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు మూడు ఇండోర్ స్టేడియాల్లో మ్యాచ్‌లు జరగనున్నాయని. తెలిపారు. నవంబర్ ఒకటి నుంచి నాలుగు వరకు క్వాలిఫైయింగ్ మ్యాచ్‌లు అలాగే ఐదో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు మెయిన్ మ్యాచ్‌లు జరుగుతాయని ఆయన వెల్లడించారు. దేశం నలుమూలల నుంచి 2200 మంది క్రీడాకారులు పాల్గొంటారని. అన్నారు. సింగిల్స్, డబుల్స్, మిక్సెడ్ డబుల్స్ విభాగంలో బాల, బాలికలకు పోటీలు జరుగుతాయని తెలిపారు. పోటీల నిర్వహణకు నగరంలోని డిఆర్‌ఎంసి ఇండోర్ స్టేడియం, పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, సాయి సందీప్ బ్యాడ్మింటన్ అకాడమీలో జరుగుతాయని తెలిపారు. పది ఈవెంట్లలో రెండు వేల మ్యాచ్‌లు జరుగుతాయని చెప్పారు. సిఎం జగన్మోహన్ రెడ్డికి క్రీడలంటే ఇష్టమని. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ టోర్నీకి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆడదాం ఆంధ్రా పేరుతో లక్ష మందికి కిట్స్ అందించామన్నారు.

బ్రోచర్ విడుదల చేస్తున్న నిర్వాహకులు

నవంబర్ ఒకటో తేదీ మధ్యాహ్నం ప్రారంభ సభలో సజ్జల రామకష్ణా రెడ్డి, మంత్రి జోగి రమేష్, మేయర్, ఎమ్మెల్యేలు పాల్గొంటారని చెప్పారు. పలు సంస్థలు స్పాన్సర్లుగా ముందుకు వచ్చాయని.. వంద మంది అఫీషియల్స్ ఈ టోర్నీ కోసం పని చేస్తున్నారని,నవంబర్ ఎనిమిదో తేదీన ముగింపు సభలో బహుమతి ప్రదానం చేస్తామని వెల్లడించారు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.